

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 19 డిసెంబర్ 2025

పేజీలు 14





# డి3లో ఏఈ అవినీతి దందా

## సస్పెండ్ అయినా మారని తీరు..

కమర్షియల్ ఏరియాలో కాంట్రవర్సీ ఆఫీసర్...

కింధిస్థాయి సిబ్బంది లోను తీవ్ర వ్యతిరేకత..

అనుమతులు లేకపోయినా ఈయన ఎవరెవరికి డీపీలు మంజూరు చేశారు ఆ వివరాలతో పాటు మరో కథనంలో పాఠకులు ముందుకు తీసుకొస్తాం..


అనంతపురం జిల్లా కేంద్రంలో డి3 కార్యాలయం అంటేనే కమర్షియల్ ఏరియా. అలాంటి కమర్షియల్ ఏరియాలో కాంట్రవర్సీ ఆఫీసర్ వ్యవహారం ఇప్పుడు విద్యుత్ శాఖ పరువును బజారున పడేస్తోంది. కమర్షియల్ కనెక్షన్ల కోసం ఎవరు వచ్చినా సరే తనదైన శైలిలో బేరసారాలకు దిగడం ఇక్కడ ఏఈకి విద్యుత్ తో పెట్టిన విద్యగా మారిపోయింది. అంటే ఈయన చేసే డిమాండ్ వింటే ఆ స్థాయిలో షాక్ కొడుతోందని కొందరు బాహాటంగానే వాపోతున్నారు.

అనంతపురం టౌన్, మేజర్ న్యూస్




### ఆయన డిమాండ్లతో షాక్!!

డి3లో ఏఈ అవినీతి దందా అంతుచిక్కని చాంతాడు గా ఉందని చెబుతుంటారు సొంత శాఖ ఉద్యోగులే. అవును ఇది వాస్తవమే అన్నట్టుగా.. గతంలో కూడా ఈయన సస్పెండ్ కావడం ఏఈ పై వస్తున్న ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తోం ది. అవినీతి అక్రమమార్గాల్లో ఆరితేరిన ఈ అధికారి దొడ్డి దారిన తిరుపతి కేంద్ర కార్యాలయంలో చక్రం తిప్పి తిరిగి పోస్టింగ్ వేయించుకున్నాడు. చేస్తున్నది ప్రభుత్వ ఉద్యోగమే అయినప్పటికీ.. ఇప్పటికి ఈయన వైసిపి సానుభూతిపరునిగా పేరు ఉంది. ఇక్కడికి వచ్చే వినియోగదారుల నుండి అక్రమంగా డబ్బులు డిమాండ్ చేయడమే కాదు.. కింది స్థాయి సిబ్బందిని కూడా తీవ్రంగా వేధిస్తున్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇంత అవినీతి మరకలు భుజాన వేసుకున్న ఈ అధికారిపై మరోసారి ఉన్నతాధికారులు విచారణ చేసి వినియోగదారులకి న్యాయం చేయాలన్న డిమాండ్ ఇప్పుడు సర్వత్ర వినిపిస్తోంది.

---

అధికారులు పనితీరు మార్చుకోవాలి...

పంచాయతీలకు అన్నీ అందించాకే అధికారుల కార్యక్రమానికి వస్తా?

ఎంపీడీవో కార్యాలయంలో కార్యక్రమాన్ని బహిష్కరించిన...

ఎమ్మెల్యే సురేంద్రబాబు



# మీరు మారరా?

## ప్రజల కోసమే అధికారులు పనిచేయాలి..

నియోజకవర్గంలోని కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పనితీరు మార్చుకోవాలని, ఎన్నో కార్యక్రమాలలో చెప్పినప్పటికీ అధికారులు తీరు మారలేదని, ప్రజల కోసమే అధికారులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు అధికారులపై మండిపడ్డారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పారిశుద్ధ్య పరికరాలు కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... అధికారులు పనితీరు మార్చుకోవాలని, ప్రజలకు ప్రతి అధికారి అందుబాటులో ఉండి పనిచే యాలని, ప్రతి పంచాయతీకి ప్రజలకు కావలసిన సామాగ్రి లతోపాటు, పారిశుద్ధ పరికరాలు అందించినప్పుడే తిరిగి మీ కార్యక్రమానికి హాజరవుతానని ఎమ్మెల్యే అధికారులకు, హెచ్చరించారు.

02 కళ్యాణదుర్గం మేజర్ న్యూస్



---

# స్క్రబ్ టైఫస్‌తో మహిళ మృతి

- నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మృత్యువాత
- భయాందోళనలో ప్రజలు
- జిల్లాలో తొలి మృతి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో స్క్రబ్ టైఫస్ తో మహిళ మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గత వారంలో శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని కదిరి నియోజకవర్గం గాండ్లపెంటకు చెందిన కదిరమ్మ అనే మహిళకు స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకడంతో ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించిన అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆమె గత కొన్ని రోజుల నుంచి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. దీంతో అనంతపురం జిల్లాలో తొలి స్క్రబ్ టైఫస్ తో మహిళ మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఆమెకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న క్రమంలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లుగా వారు నిర్ధారించారు.

మిగతా 03




## కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామమైన చిన్నవడుగూరు గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులుమాట్లాడుతూ రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, ఇతర రాష్ట్రాల మద్యం, నాటు సారా,గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల ఇళ్లల్లోను గడ్డివాముల ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా పరిశీలించి విస్తృత చెకింగులు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. గ్రామం లో ఫుట్ పెట్రోలింగ్, గ్రామ సభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు ఇచ్చారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈయన వెంట ట్రైనింగ్ ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ ఓబుళపతి, మోహన్, మారుతి తదితరులు పాల్గొన్నారు

## ప్రజాధనాన్ని వృధా చేసిన భాజపా నాయకులు

**మూడు బోర్లు ఉన్నా కూడా కొత్త బోర్లు వేయించారు**

**ప్రజాధనాన్ని వృధా చేశారన్న ఆరోపణలు చేస్తున్న కల్యం గ్రామస్తులు**

**ఆ అధికారికి ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలియదా?**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు భాజాపా నాయకులపై విమర్శిస్తున్న గ్రామస్తులు.. పూర్తి వివరాల్లోకి వెళితే.. డి. హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామంలో తాగునీటి సౌఖ్యార్థం కోసం పంచాయతీ నిధులు, ఆర్డబ్ల్యూఎస్ నిధుల కింద మూడు బోర్లు హులికల్లు పంచాయతీలో బోర్లు వేయించారు.. అయితే ఆ బోర్ లో నీటి సామర్థ్యం ప్రస్తుతానికి మూడించులు మేర తాగునీరు వస్తున్నప్పటికీ సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయకపోగా, మరో రెండు బోర్లకు శివాలయం కు, స్మశానంలో 300 అడుగుల మేర రెండు బోర్లు భాజపా నాయకులు ఆధ్వర్యంలో వేయించారు.. అయితే అక్కడ గ్రామస్తులు శివాలయానికి వేస్తే వెయ్యాలి వేశారు కానీ, స్మశానంలో వేసిన బోరుకు వృధాగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదని గ్రామస్తులు విమర్శలు గుర్తిస్తున్నారు..కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో తెదేపా నాయకులు కృషి అభినందనీయమన్నారు. ప్రజల కోసం పనిచేయాలనుకున్న ఆ మాజీ వైసీపీ నాయకులు ఇన్ని సంవత్సరాలు వాళ్ళ పార్టీని అధికారంలో ఉంది కదా? అభివృద్ధి చేయడం తెలియదా? ఈ ప్రజాధనం వృధా చేయడంలో ఆ అధికారి ఎవరు? రెండు బోర్లకు ఎంపీపీ నిధుల కింద ఆర్డబ్ల్యూఎస్ ఒక బోరు 3.2 లక్షలు, మరొక





బోర్ 1.6 లక్షలు మొత్తం నాలుగు లక్షల 80 వేలు రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే వారి లక్ష్యంగా రెండు బోర్లు వేయించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ బోర్లు ఆరోపిస్తున్నారు.వేయించిన అధికారి గ్రామాన్ని సందర్శించి నిజా నిజాలు తెలుసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయని వివరణ అడగగా ఎంపీపీ నిధుల నుంచి 3.2 లక్షలు, 1.6 లక్షలు నిధులు కేటాయించినట్లు ఆయన వివరించారు.. అయితే నాలుగు బోర్లు ఉన్నాయి కదా అని "మేజర్ న్యూస్ "ప్రతినిధి అడగగా దానిని నాకేం తెలియదు అంటూ ఆయన వివరణ ఇచ్చారు.

## మీరు మారరా?

▸▸ మొదటి పేజీ తరువాయి



నియోజకవర్గంలో అన్ని పంచాయతీలకు పారిశుద్ధ పరకరాలు అందించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. అధికారుల సమన్వయ లోపం వల్ల, వారి పనితీరు సరిలేఖ, పంచాయతీకి రావాల్సిన సామాగ్రి అరకుర రావడం, అధికారుల నిర్లక్ష్యంతో, ఇలా జరిగిందని, ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నానని సభలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఎంపీపీ మారుతమ్మ, డి డి వో నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి, చౌలం మల్లికార్జున. తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి శిక్షణ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్** : బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో గురువారం మండల స్థాయిలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (సమగ్ర కుటుంబ సర్వే) పై ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ ఇప్పించినట్లు బొమ్మలాల్ ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసి నాగమద్దయ్య



**కనేకల్, మేజర్ న్యూస్** : జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన డీసీ నాగమద్దయ్య, ఏసీ హనుమంత రావు, ఏఈఎస్ శ్రీరామ్ లు కనేకల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను గురువారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో జరుగుతున్న కార్యకలాపాలపై వారు తనిఖీలు నిర్వహించారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, అక్రమ మద్యం నివారణ చర్యలు, తనిఖీలు, గస్తీ వివరాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా అక్రమ మద్యం, గంజాయి వంటి నిషేధిత పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్లో సత్తా చాటిన కరుట్లపల్లి జడ్పీ హై స్కూల్ విద్యార్థులు ....



కూడేరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు సాయి కృష్ణ మరియు గౌస్ మహమ్మద్ పాల్గొన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి మరియు ప్రయోగాత్మక పరిశీలనలో భాగంగా వాటిని పెంపొందించడంలో ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైన్స్ మరియు ప్రయోగశాలను పట్ల అనేక నిధులు ఖర్చు చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రవేత్తలను వెలికి తీయడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.మొదటి స్థానంలో ఎకో సాన్ టాయిలెట్ కరుట్లపల్లి పాఠశాల విద్యార్థులు,రెండవ స్థానంలో వేస్ట్ మేనేజ్మెంట్ కేజీబీవీ కూడేరు విద్యార్థులు, మూడవ స్థానంలో సస్టైనబుల్ అగ్రికల్చర్ జల్లిపల్లి పాఠశాల విద్యార్థులు, ఇండివిజువల్ కేటగిరీలో డ్రిప్ ఇరిగేషన్లో కూడేరు విద్యార్థులు గెలుపొందారు. వీరంతా 20 వతేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇందులో ప్రత్యేకంగా మొదటి స్థానం సంపాదించిన కరుట్లపల్లి విద్యార్థినులైన ప్రణిత,భవానిలను మరియు ప్రధానోపాధ్యాయులైన ఆంజనేయులు, సైన్స్ ఉపాధ్యాయురాలు నాగరత్నను ఎమ్ఈఓ లు అభినందించారు.

## దేవాలయ డబ్బుల కోసం ఇరువర్గాల ఘర్షణ

### పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాల ఫిర్యాదు

**రాయదుర్గం, మేజర్ న్యూస్**: మండలంలోని రాయంపల్లి గ్రామంలో ప్రతి ఏటా మార్గశిరమాసం దశమి రోజున ఆంజనేయ స్వామి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. రథోత్సవం అనంతరం స్వామి వారికి సంబంధించిన డబ్బును ఒక్కొక్కరికి రూ. 2వేల ప్రకారం గ్రామమస్థులకే ఇచ్చి, రాబోయే సంవత్సరం ఆంజనేయ స్వామి రథోత్సవం సందర్భంగా గ్రామస్థులు నిర్ణయించిన వడ్డీతో కలిపి చెల్లించాలి. స్వామి వారి డబ్బులు తీసుకుంటే మంచి జరుగుతుందని ప్రజల నమ్మకం. అందులో భాగంగానే గత సంవత్సరం తీసుకున్న వారు డబ్బును వడ్డీతో సహా చెల్లించారు. ప్రతి ఏటాలాగానే ఈ సారి కూడా స్వామి వారి డబ్బు తీసుకోవాలని చాలా మంది భావించారు. అయితే ఒక్కరో ఇద్దరో చెల్లించడంలో రెండు మూడు రోజులు జాప్యం జరిగింది. రెండు మూడు రోజుల్లో ఇవ్వాల్సిన దేవుడి డబ్బులు ఆలస్యం కావడంతో గ్రామంలో వాగ్వివాదం జరిగింది. ఇందులో కులప్రస్తావన లేవనెత్తడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనపై యాదవ సామాజిక వర్గానికి చెందిన చిత్తయ్య, శివకుమార్, గోపాల్, రామాంజినేయులు, రామకృష్ణలు, బోయ సామాజిక వర్గానికి చెందిన మద్యాహ్నప్ప, భరత్, శ్రీరాములు, సూరి స్వామి, దొడ్డయ్య, రాజు ఇరువర్గాల వారు ఒక వర్గం పై మరో వర్గం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసుకున్నారు. ఈ పిర్యాదులపై పోలీసులు గ్రామానికి చేరుకుని ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నిండుజీవితానికి రెండే చుక్కలు..

### పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం : ఆర్డీఓ వసంతబాబు



కుందుర్పి(మేజర్ న్యూస్): మనిషి మంచిజీవితానికి రెండు పోలియో చుక్కలు చాలని ఈనెల21న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళ్యాణదుర్గంఆర్డీవో వసంత బాబు పేర్కొన్నారు. ఈనెల 21వతేదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియోకార్యక్రమంలో100% పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.అనంతరం తాసిల్దార్ ఓబులేషు,ప్రభుత్వ వైద్యఅధికారిణి తరుణ్ సాయి,డాక్టర్ సోమేశ్ కుమార్ లతో కలిసి పల్స్ పోలియో పోస్టర్లను విడుదలచేశారు. అనంతరం వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తిప్పేస్వామి,వైద్య,ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ దేవాలయంలో మాస శివరాత్రి పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా గురువారం మాసశివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కు ఉదయం నుంచి పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి మంగళహారతి కార్యక్రమం, అలాగే సాయంత్రం స్వామివారికి, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు, నిర్వహించి, పూజా కార్యక్రమంల అనంతరం వచ్చిన భక్తులకు (దాతలు) ఈడిగ అరుణ, భర్త రాము అన్న ప్రసాద వితరణ చేశారు. మరియు భజన కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైల్వే యాక్ట్ అప్రెంటిసుల స్టైఫండ్ పెంపు..

### -గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం...

**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్**: రైల్వే యాజమాన్యంలో శిక్షణ పొందుతున్న యాక్ట్ అప్రెంటిసుల స్టైఫండ్ ను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో రైల్వే యాజమాన్యంలో 1961 యాక్ట్ అప్రెంటిసు కోర్సు చేస్తున్న అభ్యర్థులకు స్టైఫండ్ రేట్లను సెప్టెంబర్ 11 నుంచి ఒక్కో అభ్యర్థికి నెలకు రూ. 9,600 రూపాయల చొప్పున స్టైఫండ్ పెంచుతూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలమేరకు రైల్వేబోర్డు, ఆయా జోన్ లు జారీ చేసిన ఆదేశాలమేరకు డివిజన్ లు, వర్క్ షాపులు లోకల్ ఆర్డర్లు జారీ చేశాయి.

# టీ డబ్బుల గొడవలో
# అమానుషం

**కళ్యాణదుర్గం బైపాస్‌లో వేడి పాలు పోసి వ్యక్తిపై దాడి!!**

**ఐదు రూపాయల బేరమే హింసకు దారి**

**పాతూరులో దారాల బేరం గొడవలో తూకపు సేరు తో దాడి!!**

**ఐదు,పది రూపాయలకే రక్తపాతాలు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురంలో కస్టమర్లపై వ్యాపారుల దాడులు,వేడి పాలు, సేరు తో హింస! అనంతపురం జిల్లాలో మానవత్వం ప్రశ్నార్థకంగా మారుతోంది. చిన్నచిన్న డబ్బుల వివాదాలు ప్రాణాల మీదకు తెచ్చే స్థాయికి చేరుతున్నాయి. కేవలం టీ డబ్బులు, ఐదు రూపాయల బేరం కారణంగా చోటుచేసుకున్న రెండు దారుణ ఘటనలు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి.

**కళ్యాణదుర్గం బైపాస్‌లో దారుణం!!:** కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డుపై ఉన్న ఓ టీ స్టాల్ వద్ద జెసిబీ నిర్వహించే వ్యక్తి టీ తాగేందుకు వెళ్లాడు. తన వద్ద చిల్లర లేకపోవడంతో 500 రూపాయల నోటు ఇచ్చాడు. చిల్లర లేదని చెప్పిన టీ కొట్టు యజమాని, కొద్దిసేపట్లో ఇస్తానని చెప్పినప్పటికీ మాటా మాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది.

**"డబ్బులు లేకుండా టీ ఎలా తాగుతావ్?" :**అంటూ కోపోద్రిక్తుడైన టీ షాప్ యజమాని, క్షణికావేశంలో వేడివేడిగా ఉన్న 10 లీటర్ల పాలను టీ తాగిన వ్యక్తిపై పోశాడు. ఒక్కసారిగా వేడి పాలతో తీవ్రంగా కాలిపోయిన బాధితుడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికుల సహాయంతో అతడిని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స కొనసాగుతోంది.

టీ డబ్బులు ఇవ్వలేక బాధపడుతున్న వ్యక్తిపై ఇంతటి అమానుష దాడి చేయడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.

**పాతూరులో మరో ఘర్షణ!!:** ఇలాంటి మరో ఘటన అనంతపురం పాతూరులోని పవర్ ఆఫీస్ సమీపంలో చోటుచేసుకుంది. సరుకుల అంగడి నిర్వహిస్తున్న ఓ వ్యాపారి వద్దకు ఓ వ్యక్తి పూలు అల్లే దారపు చుట్టాలు కొనడానికి వచ్చాడు. బేరం విషయంలో ఐదు రూపాయలు ఎక్కువ చెప్పాడంటూ కొనుగోలుదారు దూషణలకు దిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన షాప్ యజమాని, సరుకులు కొలిచే తూకపు సాధనంతో కొనుగోలుదారుడిపై దాడి చేశాడు. దాడిలో అతడికి తలపై తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. "ఎక్కువ ధర ఎందుకంటూ అడిగితే దాడి చేశారు" అంటూ బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు.

**ప్రజల్లో ఆగ్రహం! :** ఈ రెండు ఘటనలు అనంతపురంలో తీవ్ర కలకలం రేపాయి. "ఐదు రూపాయలు పది రూపాయల కోసం ప్రాణాలతో ఆడుకోవడమేనా?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యాపారం అంటే సేవతో పాటు సహనం కూడా కావాలన్న విషయాన్ని మరిచి, క్షణికావేశాలకు లోనై దాడులకు దిగితే చివరికి బంగారు భవిష్యత్తే నాశనం అవుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. టీ తాగేందుకు వచ్చిన వ్యక్తిపై వేడి పాలు పోయడం ఎంతవరకు న్యాయం? బేరం అడిగినందుకే తూకపు సేరు తో దాడి చేయడమేనా వ్యాపార ధర్మం? ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, వ్యాపారులు సంయమనం పాటించాలని ప్రజలు , విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు గ్రీవెన్స్‌డేలో పాల్గొననున్న ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని బాలవెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, శుక్రవారం వివిధ శాఖ ల అధికారులతో కలసి ఉదయం: 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంట వరకు ప్రజా పిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొంటారు. కావున సమస్యలు గల రైతులు, ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని తమ సమస్యలపై పరిస్కారం కొరకు అర్జీలు సమర్పించుకోవాలని తెలియజేశారు.

## ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని బళ్లారి రోడ్డులో ఉన్న రామకృష్ణ వృదాశ్రమం వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు గురువారం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇరువురు యువకులు గాయాల బారిన పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని చదం గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన ముత్తప్ప రాయదుర్గంలో సొంతపనులు చూసుకుని చదం గొల్లలదొడ్డికి, అదే గ్రామానికి చెందిన వడ్డే నరసింహులు రాయదుర్గం కు ద్విచక్ర వాహనాల్లో వస్తున్నారు. ఇరువురు అతి వేగంగా వస్తూ వృద్ధాశ్రమం వద్ద ఢీ కొన్నారు. ఈ ఘటనలో ముత్తప్పకు కాలు, నరసింహులుకు చేయి విరిగినట్లు తెలిపారు. వీరిరువురిని చికిత్స నిమిత్తం రాయదుర్గం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి రెఫర్ చేశారు.

## స్క్రబ్ టైఫస్‌తో మహిళ మృతి

▸▸ మొదటి పేజీ తరువాయి

**భయాందోళనలో ప్రజలు**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తొలి స్క్రబ్ టైఫస్ తో మహిళ మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. దీంతో ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజలు తీవ్ర భయాందోళనలు పడుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఈ విషయం పై ఎలాంటి విషయాన్ని బయటకు చెప్పకుండా అత్యంత జాగ్రత్తపడ్డారు. దీంతో ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత పూర్తిగా విస్మరించారని ఎందుకోసమే ఈ విషయంపై ఎలాంటి నివేదికలను సమర్పించకుండా ప్రస్తుతం ఎన్ని కేసులు నమోదవుతున్నాయి ఇతర అంశాలను బహిర్గతం చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపడుతుందో నంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దుద్దేకుంట, గంగవరం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డైట్ సిబ్బంది



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం, దుద్దేకుంట గ్రామాల్లోని ఎస్సీ ప్రాథమిక పాఠశాలను డైట్ బృందం సందర్శించింది. డైట్ సీనియర్ లెక్చరర్ గోవిందరాజులు, అస్లామ్ బాషా, శ్రీనివాసులు తరగతులను సందర్శించి, తరగతి స్థాయిని ఆధారంగా చేసుకుని గణితం నందు చతుర్విధ ప్రక్రియలు, తెలుగు మరియు ఇంగ్లీష్ నందు చదవడం రాయడం, అక్షరాల గుర్తింపు, తెలుగు ఇంగ్లీష్ నందు పదాల డిక్టేషన్ నిర్వహించి, అక్కడే వాటిని అస్సేస్ చేసి, ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి నుంచి ఉత్తరాదికి ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ తిరుపతి నుంచి ఉత్తరాదికి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి కాచిగూడ వెళ్ళే నంబర్ 07297 ప్రత్యేక రైలు ఈనెల 19న శుక్రవారం సాయంత్రం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శనివారం ఉదయం 09:30 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు రేణిగుంట,గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల,తెనాలి, గుంటూరు, మిర్యాలగూడ,నల్గొండ,చర్లపల్లి, మల్కాజిగిరి స్టేషన్లలో నిలుస్తోంది. అలాగే తిరుపతి నుంచి ప్రయాగ రాజ్ (అలహాబాద్) వెళ్ళే నంబర్ 07298 ప్రత్యేక రైలు ఈనెల 20న శనివారం తిరుపతి నుంచి ఉదయం 08:15 గంటలకు బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 04:30 గంటలకు ప్రయాగ రాజ్ (అలహాబాద్) చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు రేణిగుంట,రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, గుత్తి, గుంతకల్లు, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా,యాద్గిర్, వికారాబాద్, లింగంపల్లి,సికింద్రాబాద్,కాజీపేట,పెద్దపల్లి, మంచిర్యాల,సిర్పూర్ కాగజ్ నగర్,బల్హార్షా, చంద్రాపూర్,నాగ్ పూర్,బేతుల్,ఇటార్సీ,భోపాల్, బినా,ఝాన్సీ,ఒరాయ్,కాన్పూర్ సౌత్ స్టేషన్లలో నిలుస్తోంది.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ ఉద్యోగులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ, సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఏపి ఎస్సీ, ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి రామంజినమ్మ,శాంతకుమారి, అనితా, సరస్వతి, కవితా,సునీతా, అరుణేశ్వరి, విజయ, ఈశ్వరి, తదితరులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పిల్లల సంరక్షణ సెలవులు ఎప్పుడైనా వాడుకొనే వేసులు బాటు కల్పించడంతో అనేక మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. గతంలో మహిళలకు సెలవులు ఉన్నప్పటికీ అమలుకాలేదని వారు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా ఉద్యోగులు రామలక్ష్మి, పద్మ,వరలక్ష్మీదేవి,రాజేశ్వరి, శశికళ, సాయిప్రియ, ప్రమీల, నల్లమ్మ, ఉషా, కమలాబాయి,తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు వినియోగించుకోండి

**- తహసిల్దార్ అనిల్ కుమార్**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు భూమికి సంబంధించిన సమస్యలలో కొన్ని అనగా మ్యుటేషన్, ఆర్.ఓ. ఆర్. (రికార్డు అఫ్ రైట్స్), యఫ్. లైన్ మరియు సబ్ డివిజన్ వంటి చాలా సమస్యలు మండల స్థాయి నందు పరిష్కరింపబడతాయని, కావున సదరు సమస్యలకు సంబంధించి పరిష్కారము కై ముందు మండల స్థాయి నందు సంప్రదించవలసినదిగా తహశీల్దారు కోరడమైనది. సమస్యలు మండల స్థాయి మరియు డివిజన్ స్థాయి నందు పరిష్కారం కాని సందర్భము లోనే జిల్లా కల్లెక్టరు వారిని సంప్రదించ వలసినదిగా తెలియజేయడమైనది. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సవరించిన ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, 2025 మేరకు భూమి రికార్డుల మార్పునకై అప్పీలేట్ అధికారి గా సబ్ కలెక్టర్/రెవిన్యూ డివిజనల్ అధికారి వారిని బదలాయించడం అయినది. కావున భూమి రికార్డుల మార్పునకు (ఆర్ ఓ ఆర్) సంబంధించిన సమస్యల పరిష్కారానికై రెవిన్యూ డివిజనల్ అధికారి వారిని సంప్రదించ వలసినదిగా తెలియజేయడమైనది. ప్రజల సౌఖర్యార్థం బెలుగుప్ప తహసీల్దార్, కార్యాలయము నందు "పిజిఆర్ఎస్ హెల్ప్ డెస్క్" లను ఏర్పాటు చేయడం జరిగినది. కేవలం సోమవారం మాత్రమె కాకుండా మిగిలిన రోజులలో కూడా మీ యొక్క సమస్యల పరిష్కారమునకై తగిన సూచనలను సదరు కార్యాలయముల నందు ఏర్పాటు చేసిన "పిజిఆర్ఎస్ హెల్ప్ డెస్క్" ద్వారా పొందవచును. కావున ప్రజలందరూ మండల స్థాయి నందు జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని, సదరు సమస్యలు క్రింది స్థాయిలో పరిష్కారం కాని యెడల మాత్రమే జిల్లా కల్లెక్టరు వారిని సంప్రదించవలసినదిగా తెలిపారు.

## అంకంపల్లిలో డివిజన్ స్థాయి జూడో పోటీలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నందు కళ్యాణదుర్గం డివిజన్ జూడో పోటీలు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా ఎంఈఓ హరికృష్ణ పాల్గొనగా పిడి కోటప్ప ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అంకంపల్లి, మాకోడికి, వెంకటాద్రి పల్లి, ఎర్రగుంట పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో 25 కేజీలు విభాగంలో వి. భరత్ నాయక్, 30 కేజీలు విభాగంలో టీ మల్లికార్జున, 35 కేజీల విభాగంలో డి. హిమాయత్, 40 కేజీల విభాగంలో హిదాయత్, 45 కేజీలు విభాగంలో సి. వినయ్, 50 కేజీల విభాగంలో ఎం. రిషి నాయక్, 55 కేజీల విభాగంలో అస్లాం భాష, 60 కేజీలు విభాగంలో మహంతేష్, 60 కేజీలు విభాగంలో భరత్, 66 కేజీల్లో కె విశాల్ స్వర్ణ పథకాలు సాధించారు. అంకంపల్లి పాఠశాల విద్యార్థులు డి. యోగేంద్ర వెండి పతకం, సందీప్, ధర్మతేజ, వరుణ్ కుమార్, సంజయ్ కుమార్‌లు కాంస్య పథకాలు సాధించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు తోడ్పాటు అందించినవారు టీడీపీ నాయకులు పురుషోత్తం నాయుడు 300 మంది విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు. సర్పంచ్ రుద్రానంద 25 స్పోర్ట్స్ డ్రెస్సులు అందించారు, అరుణ్ రూ.12వేలు విలువైన ఎలక్ట్రానిక్ బెల్ విరాళం ఇచ్చారు, వేణుగోపాల్ బహుమతులు అందించారు. నరసింహులు షామియానా ఏర్పాటుకు రూ.3,500లు విరాళం ఇచ్చారు. టిడిపి నాయకులు నరేంద్ర చౌదరి పాఠశాల ఆవరణంలో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోమశేఖర్, కృష్ణయ్య, శీనా, ఈశ్వర్, శంకరయ్య, బి వెంకటేష్ సురేష్, చంద్ర, సత్యప్ప, ప్రతాప్ పాల్గొన్నారు.

## బొమ్మనహల్ ఎంపీపీని సన్మానించిన వైఎస్ఆర్సిపి నాయకులు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం నూతన ఎంపీపీగా ఎన్నికైననాగరత్నమ్మని మర్యాదపూర్వకంగా కలిసి వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండలం వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రాజగోపాల్ రెడ్డి, మండలాల కన్వీనర్లు పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, రామాంజనేయులు, జడ్పిటిసి లోకేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, జిల్లా పంచాయతీ రాజ్ ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ వీరన్న గౌడ్, వైసిపి నాయకులు హొన్నూర్ ఆనంద్ రెడ్డి, బెన్నికలు చెన్నయ్య గరుడచేడ, కోరి బసన్న గౌడ్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా

**30 మందికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల ద్వారా పేదలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని తన స్వగృహంలో గురువారం ఆయన 30 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 8. 89లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రిలో అప్పులు చేసి ఖరీదైన చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు , ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం ఆ కుటుంబాలకు ఎంతో ఊరట కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, రాయదుర్గం, డి.హీరేహాళ్, కణేకల్లు మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, పాటిల్ మోహన్ రెడ్డి, వన్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, కౌన్సిలర్ ప్రశాంతి, సోము తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయండి...

### ఉప కమిషనర్ డాక్టర్ పావని





అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ యొక్క ఆదేశాల మేరకు గురువారం మునిసిపల్ కార్పొరేషన్ లో పల్స్ పోలియో కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఆదివారం 21 వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం ఉన్నందున అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్స్ కి హెల్త్ సెక్రటరీ లకు, ఆశాలకు పల్స్ పోలియో కార్యక్రమం పైన అవగాహన సదస్సు లో పలు అంశాల గురించి ఉప కమిషనర్ ఇన్చార్జ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పావని సూచించారు. అర్బన్ పరిదిలో గల ఎస్టిమేసన్ చిల్డ్రన్స్ 34310 పిల్లలకు మొదటి రోజే వంద శాతం అయ్యేలాగా కృషి చేయాలని తెలియచేశారు. అర్బన్ పరిదిలో 120 బూత్ లు, 8 ట్రాన్సిట్ పాయింట్ లు 12 మంది సూపర్ వైజర్స్ ను వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్మునైజేసన్ ఆఫీసర్ శసిభూసన్ , అర్బన్ నోడల్ ఆఫీసర్ విష్ణు మూర్తి , ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్ , మెడికల్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై నగరపాలక సంస్థ కార్యదర్శులకు అవగాహన




అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ యొక్క ఆదేశాల మేరకు అనంతపురము నగరపాలక సంస్థలోని అన్ని శాఖల వార్డు కార్యదర్శులకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్, వెలగపూడి, అమరావతిలో శిక్షణకు హాజరై వచ్చిన మాస్టర్ ట్రైనర్లచే శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే రేపటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో వార్డు సచివాలయ ఉద్యోగులు ఈ సర్వే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియను యుఎఫ్ఎస్ మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబం నుండి ఆర్థిక, సామాజిక, విద్యా సంబంధిత, ఉపాధి వివరాలతో పాటు పలు కీలక సమాచారాలను నమోదు చేస్తారు. ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, ఆదాయం, ఆస్తులు, ఇళ్ళ వివరాలు, సామాజిక మ్యాపింగ్ వంటి డేటాను సేకరిస్తారు సేకరించిన వివరాల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను చేర్చడం తో పాటు, ఈ సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులను జారీ చేస్తారు. ఈ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుల జారీని సులభతరం చేయడానికి ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు మాస్టర్ ట్రైనర్లు హాజరైన సచివాలయ కార్యదర్శులకు తెలియచేశారు. కార్యక్రమము లో మాస్టర్ ట్రైనర్లు వై. గిరి ప్రసాద్, పి. బాల రాజు, ఎం. రాఘవేంద్ర రావు, ఏ. శిల్పా రాణి, ఏ. శ్రావంతి, జె. శివ శంకర్, ఎం.కె. వరప్రసాద్, టి. కలావతమ్మ, అన్ని సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.





## అహుడ @ మోడ్రన్ అనంత

**వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా సమీక్షించిన అహుడ చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

**అహుడ గ్రీవెన్స్ లో పలు అర్జీలు స్వీకరించిన చైర్మన్ వరుణ్..**

**సమస్యల పరిష్కారానికి హామీ**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతనగరంలో అధునాతన స్విమ్మింగ్ పూల్స్, జిమ్, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఆహుడా అట్ ది రేట్ మోడ్రన్ అనంతగా తీర్చి దిద్దుతామని అహుడా చైర్మన్ టిసి వరుణ్ అన్నారు. గురువారం జాయింట్ కలెక్టర్, అహుడ వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో కలిసి వివిధ అంశాల గురించి సుదీర్ఘంగా సమీక్షించారు. త్వరలోనే పెనుకొండ మడకశిర ఎంఐజి లేఅవుట్ లలో ప్లాట్ లకు ఈ యాక్షన్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. వైసిపి హయాంలో వదిలేసిన హిందూపురం, కోడూరు ఎంఐజి లే అవుట్ పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేయాలన్నారు. అహుడ పరిధిలో ఎక్కడ అనాథరైజ్ లేఅవుట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అలా ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని.. అదేవిధంగా అనుమతులు తీసుకొని మూడేళ్లలో పనులు పూర్తి చేయని యజమానులు డెవలపర్లకు కూడా నోటీసులు ఇవ్వాలన్నారు. అనంతరం అహుడ కార్యాలయంలో చైర్మన్ వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పలు అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అదేవిధంగా ధర్మవరం కొడుతూరు లేఅవుట్ ప్లాట్ల విక్రయానికి వినూత్న ఆలోచనలతో కియోస్ ప్రారంభించి విస్తృత ప్రచారం చేయాలని అహుడా సిబ్బందిని ఆదేశించారు.

కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్, కేఎండి. ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, డిఈ రేవంత్, జేపిఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ రోగులు తరలించేందుకు కాదు..

**చెత్త తరలించేందుకు స్ట్రెచ్చర్లు వినియోగం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి..**

**మామూళ్ల మత్తులో తుగుతున్న అధికారులు**



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వినూత్న వ్యవహారానికి తెర లేపారు. ఆసుపత్రి పరిధిలో రోగులను తరలించేందుకు స్ట్రెచ్చర్లు, వీల్ చైర్లు లేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సదరు శానిటేషన్ కాంట్రాక్టర్ ఏకంగా చెత్తను తరలించేందుకు ఇలా స్ట్రెచ్చర్లు వినియోగిస్తున్నాడు. సాధారణంగా చెత్తను తరలించేందుకు ప్రత్యేకమైన వాహనాలను వినియోగించాల్సిన నిబంధనలు ఉండగా, ఇక్కడ అధికారులకు మామూలు లను ఎరగా వేయడంతో సదరు కాంట్రాక్టర్కు వారు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఇద్దరు ఉన్నతాధికారులకు భారీ మొత్తంలో మామూళ్లను అందించారని అందుకోసమే వారి నోరు కాంట్రాక్టర్ మామూళ్లతో మూసి పోయిందని విమర్శిస్తున్నారు. వారి ఇళ్లలో పనిచేసే కి మాత్రం శానిటేషన్ వర్కర్లను వినియోగిస్తున్న దౌర్భాగ్యమైన పరిస్థితి జిల్లాలో నెలకొని ఉన్న వారికి ఏమాత్రం సిగ్గు ఎగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి అంటూ ప్రతి ఒక్కరూ అధికార యంత్రాంగా తీరుపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజార్చిన సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## లంచం అడిగితే నేరమే..!!

### 1064కి ఫోన్ చేయండి!!

**ప్రజల భద్రతే మా బాధ్యత, అనంతపురం నూతన ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ రెడ్డి!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో నూతన ఏసీబీ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ రెడ్డి లంచాల నిర్మూలనపై స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ఏ ప్రభుత్వ శాఖలో అయినా, ప్రభుత్వ ఉద్యోగి తన విధి నిర్వహణలో లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే ప్రజలు ఏం చేయాలి? :** ప్రభుత్వ ఉద్యోగి చేయాల్సిన పనులకు లంచం అడిగితే భయపడాల్సిన అవసరం లేదు. వెంటనే 1064 టోల్ ఫ్రీకి కాల్ చేయండి లేదా నేరుగా ఏసీబీని సంప్రదించండి. చట్టబద్ధంగా చర్యలు తప్పవు.

**ఫిర్యాదు చేసిన వారు భయపడాలా? :** అసలు అవసరం లేదు. ఫిర్యాదు దారుడి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతాం. వారి భద్రతకు ఏసీబీ పూర్తి బాధ్యత తీసుకుంటుంది.

**ఏసీబీ ట్రాప్ అనంతరం బాధితుడి పని పరిస్థితి ఏమిటి? :** ఉద్యోగి ట్రాప్ అయిన తర్వాత, ఫిర్యాదు దారుడి పని ఎక్కడ ఆగినా దాన్ని పూర్తయ్యేలా మేమే చూసుకుంటాం. ప్రజలకు నష్టం జరగనివ్వం.

**మీ ప్రధాన లక్ష్యం ఏమిటి? :** ప్రభుత్వ సేవలు లంచం లేకుండా ప్రజలకు చేరాలి. పారదర్శక పాలన, బాధ్యతాయుత సేవలే మా లక్ష్యం.

ప్రజలకు ఏసీబీ విజ్ఞప్తి.. లంచం అడిగితే మౌనంగా ఉండొద్దు.. 1064కి ఫోన్ చేయండి.. నిజం చెప్పినవారికి ఏసీబీ అండగా ఉంటుంది. వివరాలను వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ రెడ్డి

## రహదారి ఇవ్వండి...

### అహుడా గ్రీవెన్స్‌లో వినతి..



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం కక్కలపల్లి గ్రామ పొలం రుద్రంపేట పంచాయితీ సర్వేనెంబర్ 157/2 వ లెటర్ సవేరా హాస్పిటల్ వద్ద ఉన్న 40 అడుగుల రోడ్డును ఓ కన్స్ట్రక్షన్ సంస్థ వారు స్వార్ధంగా వ్యవహరించడం వల్ల రహదారి మూతపడే పరిస్థితి వచ్చిందని పలువురు బాధితులు వాపోయారు. దాదాపు 30 కుటుంబాలు నివసిస్తున్నాయని, కావున అహుడ అధికారులు చొరవ తీసుకొని తమకు రహదారి చూపాలని గురువారం నిర్వహించిన అహుడ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో చైర్మన్ టి సి వరుణ్ ప్లానింగ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సమస్యను పరిశీలించి రెండు వారాల్లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని చైర్మన్ వరుణ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భారతి సురేష్, అబ్దుల్ వహాబ్ భీమ లింగ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై త్వరలో గ్రామాల పర్యటనలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే గ్రామాల పర్యటనలు చేస్తున్నట్లు జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రామప్ప నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాలు, సాగు తాగునీరు సమస్యలపై తెలుసుకొనేందుకు గ్రామాలలో పర్యటించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ప్రజలను అందుబాటులో మరి సమస్యలను తెలుసుకొని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి .. పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని రామప్ప నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కో కన్వీనర్ కురుబ నారాయణ, మహిళా అధ్యక్షురాలు గంట సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షురాలు పామిడి లక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి వెంకటేషు, తాడిపత్రి ఇన్చార్జి చుట్ట ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దుద్దకుంట రమేష్, తాడిపత్రి మండల అధ్యక్షులు పులి వెంకటేష్, గుంతకల్ మండల అధ్యక్షులు రోషన్ కుమార్, పామిడి మండల అధ్యక్షులు సాయి, గార్లదిన్నె మండల అధ్యక్షులు చిన్న, వడ్డే లలిత, వడ్డే చంద్రశేఖర్, వై రమాదేవి, జిల్లా కన్వీనర్ వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి.. ఎమ్మెల్యే అమిలినేని

### పోలియో చుక్కల పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ అధికారులు..



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** ఆదివారం రోజున ఉదయం నుంచి అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి 5 సంవత్సరాల చిన్న పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. గురువారం ప్రజావేదిక నందు డిప్యూటీ డీఎమ్ అండ్ హెచ్ ఓ రాజేష్, సీడీపీఓలు లక్ష్మీప్రసన్న, పద్మావతి, వైద్య శాఖ అధికారులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ సీనియర్ నాయకులు, చౌలం మల్లికార్జున, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, ఇతర నాయకుల చేతుల మీదుగా పోలియో చుక్కలు పోస్టర్లను విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ స్థానిక నాయకులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు విధిగా ఈ నెల 21న ఆదివారం ఉదయం నుంచే చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.. గురువారం నుంచే గ్రామాల్లో అవగాహన కల్పించి తప్పకుండా ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వారి నిండైనా జీవితం కోసం వేయించాలని తెలిపారు.

# బాలికలు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

### మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ డాక్టర్ బిఎన్ శ్రీదేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాలికలు బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, వాటితో ఎన్నో రకాల శారీరక, మానసిక అనర్థాలు చోటు చేసుకోవడమే కాకుండా, అమ్మాయిలు చదువుకు దూరమై తమ బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందని మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి తెలిపారు. మండలంలోని రేణుమాకులపల్లి ఉన్నత పాఠశాలలో మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ డాక్టర్ బిఎన్ శ్రీదేవి గురువారం బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ బిఎన్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు వందరోజుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశిత వయస్సు లోపు పెళ్లిళ్లు చేసుకుంటే మానసిక, ఆరోగ్య పరంగా ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని చెప్పారు. చట్టాలు, రక్షణ వ్యవస్థలు, హక్కుల పట్ల బాలికలకు అవగాహన కల్పించారు. మీరు సురక్షితంగా ఉండడమే కాకుండా మరొకరిని రక్షించగలిగే శక్తి మీలో ఉండాలని ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలవివాహాలు అధికంగా జరుగుతున్నాయని, అలాంటి వాటిని ప్రోత్సహించినా, బాధ్యత వహించినా చట్టపరంగా శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలు, ఫోక్సో 2012, బాల్య వివాహ నిరోధక చట్టం 2006, చెడు స్పర్శ, మంచి స్పర్శ, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి తదితర సేవలపై అవగాహన కల్పించారు. ఇతరుల నుంచి ఎలాంటి వేధింపులు ఎదురైనా తక్షణమే 112, 100, 1098 నంబర్లకు కాల్ చేయాలని గుర్తు చేశారు. బాలికలు బాల్య వివాహాలకు దూరంగా ఉండి క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలని మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాకే భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి వర్కర్లు నాగలక్ష్మి, చాముండేశ్వరి, ఆశా కార్యకర్తలు, బోధనా సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# జిల్లా అధికారులతో కంపెనీ ప్రతినిధుల సమావేశం..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు మండల పరిధిలో కల టేకులోడు, పెనుకొండ మండల పరిధిలోని గుడిపల్లి పారిశ్రామికవాడలో ఏర్పాటు చేయబోయే పరిశ్రమల గురించి జిల్లా అధికారులతో కంపెనీ ప్రతినిధులు భేటీ అయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం రేమండ్స్ గ్రూప్ జె కె మైని పుట్టపర్తిలోని జిల్లా నైపుణ్యాభి వృద్ధి సంస్థ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల అధికారి మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులను కలిసి పలు విషయాలపై చర్చించారు. గుడిపల్లి పారిశ్రామిక వాడలో, టేకులోడు పారిశ్రామిక వాడలో ప్రెసిషన్ ఇంజనీరింగ్ మరియు గ్లోబల్ ఏరోస్పేస్ రంగాలలో ఏర్పాటు చేయబోయే పరిశ్రమలలో వారికి కావాలసిన నైపుణ్యాలు, మరియు నైపుణ్యం కలిగిన వారికి కల్పించబోయే ఉద్యోగ అవకాశాల గురించి, సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా లభించబోవు వివిధ రకాల అప్రూవల్స్ గురించి ఇన్సెంటివ్స్, జిల్లాలో వున్న ఐటిఐ / పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివిన వారికి కల్పించేబోయే ఉద్యోగ అవకాశాల గురించి సమావేశంలో చర్చించారు. 2027 జనవరి నాటికి మొదటి దశలో ఉత్పత్తి ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు ప్రియా మనోజ్ , చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్,రాఘవేంద్ర, చీఫ్ ఆపరేషన్ ఆఫీసిర్, స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్ మెంట్ ఆఫీసిర్ తేజ్ కుమార్ పాల్గొన్నారు.



# పంచాయతీ విభజన పై గ్రామసభ ద్వారా నివేదిక

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండల పరిధిలోని ముత్తుకూరు పంచాయతీ లో , మద్దనుకుంట, కేకే పాళ్యం, పంచాయతీలను విభజన చేయడానికి చేయడానికి సర్పంచ్ జగదాంబ ,పంచాయతీ కార్యదర్శి అమరేష్, ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి ఇందుకు పంచాయతీ పాలకవర్గం మరియు పంచాయతీ ప్రజలు ఆమోదం తెలిపినట్లు పంచాయతీ కార్యదర్శి అమరేష్,తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులు మద్దన కుంట షబ్బీర్, డైరెక్టర్ ప్రకాష్, పంచాయతీ నాయకులు కుమార్ శివన్న దర్శన్ నిరంజన్ మూర్ల గిరి యప్ప ,నారాయణప్ప బసవరాజు సిద్ధేశప్ప, నరసింహస్వామి, రాజప్ప, వేణుగోపాల్ రెడ్డి, జయరామ నాయక్, పంచాయతీ ప్రజలు గ్రామసభ లో పాల్గొన్నారు.

## చిరుత సంచారంతో గ్రామస్తులు ఆందోళన

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని మరువకుంట్లపల్లి గ్రామ సమీపంలో చిరుత పులి సంచరించినట్లు గ్రామస్తులతో పాటు వాహనదారులు భయాందోళన వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలో చిరుత సంచారం కారణంగా గ్రామస్తులతో పాటు పశుకాపర్ల సైతం తీవ్ర భయాందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు స్పందించి గ్రామస్తులకు భయాందోళన గురి కాకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతిష్ట, మండల పూజా కార్యక్రమాలు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నమిట్ట వద్దనున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 20, 21 తేదీల్లో శ్రీ మహాగణపతి సుబ్రహ్మణ్యేశ్వర, నవ నాగదేవత త్రయంబకేశ్వర, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, మాలికాపురత్తమ్మ, ధ్వజ శిఖర ప్రతిష్టాపన మండల పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 20న ఉదయం ఏడు గంటలకు గోపూజ గంగ పూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం వృత్విక్వ వర్ణం, కలశారాధన, ప్రతిష్ట విగ్రహాలకు విశేష అభిషేకాలు మహా పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 10 గంటలకు భజన కార్యక్రమం, 12 గంటలకు కన్నె స్వాముల కన్య పూజ కార్యక్రమం, ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు పుష్పాభిషేకం, 6:30 గంటలకు పడిపూజ, భజన కార్యక్రమం, 9.30గంటలకు హరివరాసనం పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే 21న ఉదయం 11 గంటలకు వసంతోత్సవం, చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గాండ్లపెంట మండల ప్రజలు, అయ్యప్ప స్వామి మాలధారులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపు నిచ్చారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంచేయొద్దు

**- ఆర్డిఓ వసంతబాబు.**



**కుందుర్పి(మేజర్ న్యూస్)** ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి వసంతబాబు గురువారం కుందుర్పిలో పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో( పిజిఆర్ఎస్)లో సమస్యలపై ఫిర్యాదు చేసుకున్న లబ్ధిదారుల సమస్యలపై ఆర్డీవో స్థాయిలో ఉన్నసమస్యలు పరిష్కరించడం కోసం ఆయన గురువారం కుందుర్పి తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. పలువురు ఫిర్యాదుదారులను పిలిపించి సమస్యల పరిష్కారంలో భాగంగాచర్చించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఓబులేసు,డిప్యూటీ తాసిల్దార్ తిప్పేస్వామి,రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

# వాస్తవాలను ప్రచురిస్తూ.. 'సూర్య' పత్రిక మరింత ముందుకు సాగాలి

### 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణలో జనసేన సీనియర్ నాయకులు మంచి శివశంకర్




**కదిరి, మేజర్న్యూస్ :** నేటి సూర్యదినపత్రిక వాస్తవాసులను ప్రచురిస్తూ.. ఇప్పటికే ప్రజల మన్ననలు పొందుతోందని జనసేన సీనియర్ నాయకులు, బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ తెలిపారు. గురువారం పట్టణ సమీపంలోని గంగమ్మ మోరివద్దనున్న బ్లూమూన్ విద్యాసంస్థ వద్ద మంచి శివశంకర్ సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో ఇన్చార్జ్ ఫారుక్ చైర్మన్ శివశంకర్కు దుశ్శాలువకప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ సూర్య పత్రిక ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వాస్తవాలను ప్రచురిస్తోందన్నారు. 2026 సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే కొత్త సంవత్సరంలో మరింతగా సూర్య పత్రిక ప్రజామోదం పొందుతుందని తెలియజేశారు. పత్రికా యాజమాన్యం, ఆర్ఎం లక్ష్మినారాయణ, పాత్రికేయులు, సూర్య పాఠకుల 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లతో పాటు ఉపాధ్యాయులు, పాత్రికేయులు మాధవ్, నజీర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెడబల్లి ఉపకేంద్రం మూసివేత..

# రోగులకు అందని వైద్యం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెడబల్లి ఉపకేంద్రం పనిచేయడం లేదని రోగులు వస్తే ఎప్పుడూ తలుపులు మూసి ఉంటాయని రోగులు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు ఆ ఉపకేంద్రం మూసి ఉండడంతో ఆ రోగులు దిక్కులేని స్థితిలో పట్టణాల వైపు పోవలసి వస్తోంది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తమ రోగాన్ని నయం చేయుటకు వస్తే టాబ్లెట్స్ ఇచ్చి పంపు తున్నారని, ఆపై కదిరి ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారని విమ ర్శించారు. సమీపంలోని కదిరి అడిషనల్ డీఎం హెచ్ఓ ఉన్న తనిఖీలు చేసినట్లు రికార్డులు నమోదు చేసుకుంటారు. తప్ప కేంద్రాల వైపు కన్నెత్తి చూడ లేదని పలువురు గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు ఆరోగ్య ఉప కేంద్రాలపై దృష్టి సారించాలని రోగాలకు న్యాయం చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత

- ప్రజా దర్బార్ లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడుకూడదని. ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి.. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతపురం రూరల్ మండలంలోని ఏ.నారాయణపురం పంచాయతీ నుంచి పాపంపేట పంచాయతీని ప్రత్యేక పంచాయతీగా చేయాలని ఎమ్మెల్యే సునీతకు స్థానికులు విజ్ఞప్తి చేశారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనం, మారెమ్మ అమ్మవారి దేవాలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, భజన మందిరం కావాలని విన్నవించారు. సనప గ్రామంలో సిసి రోడ్లు కావాలని, మదిగుబ్బ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, మదిగుబ్బ తండా వరకు ఉన్న బి.టి రోడ్డు చెరువులో పొడైందనీ మరమ్మతులు చేయించాలని కోరారు. తండాలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సిసి రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పంపనూరు గ్రామంలో సిసి రోడ్లు, సచివాలయమునకు కాంపౌండ్ వాల్, ఆంజనేయస్వామి భజన మందిరం కోసం అర్జీలు ఇచ్చారు. భూముల మ్యుటేషన్ గురించి విజ్ఞప్తి చేయగా.. తహసిల్దార్ తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. హౌసింగ్, పింఛన్ల కోసం అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ స్థానికంగా ఉన్న అధికారులు ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తే.. అవి మా వరకు రావన్నారు. కొన్ని చోట్ల సచివాలయం స్థాయిలోనే పరిష్కారమయ్యేవి ఉన్నాయన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీ గురించి వారికి సాధ్యాసాధ్యాలపై క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యమే కొన్ని సార్లు పెద్దవి అవుతాయన్నారు. భూముల మ్యూటేషన్లకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినా.. కొన్ని చోట్ల ఇంకా నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. మరోవైపు కార్యకర్తల సమావేశంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు ఏవైనా ఇబ్బందులు ఉంటే.. నేరుగా నన్నే కలవాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కరికి అన్యాయం జరగదని. వివిధ రూపాల్లో వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది

వారి సమస్యల పరిష్కారానికి కూడా చొరవ చూపుతోంది
-పరిటాల శ్రీరామ్



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన 5జీ మొబైల్ ఫోన్లను ధర్మవరం పట్టణంలో అంగన్వాడీలకు ఆయన అందజేశారు. ధర్మవరం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్మవరం పట్టణం, ధర్మవరం రూరల్ మండలంలోని 230 మంది అంగన్వాడి కార్యకర్తలు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ఈ సెల్ ఫోన్లు అందజేస్తున్నారన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడానికి ఈ సెల్ ఫోన్లు ఉపయోగపడుతాయన్నారు. ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలనే ఆలోచనతో ప్రభుత్వం సెల్ ఫోన్లు అందజేస్తోందన్నారు. మూడేళ్లు దాటిన తర్వాత పిల్లలకు భోజనం తినడం దగ్గర నుంచి అన్నీ నేర్పేది అంగన్వాడీలేనన్నారు. చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా ప్రభుత్వం నుంచి వచ్చే వాటిని అందించాలన్నారు. . ప్రభుత్వం అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతుందని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్ ధర్మవరం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, పరిసే సుధాకర్ సుధాకర్ నాగూర్ హుస్సేన్, మేకల రామాంజనేయులు,విజయ్ సారధి, ఏలు కుంట్ల రమణ తలారి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

### జాతీయస్థాయి హాకీ
## పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థి




ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని టికంగడ్ లో జరుగు జాతీయ స్థాయి అండర్ 14 స్కూల్ గేమ్స్ హాకీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు కు జీవనజ్యోతి పాఠశాల 8వతరగతి విద్యార్థి యస్.విక్కీ ఎంపికయ్యాడు. గత నెల తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్. జి.ఎఫ్ అండర్ 14 హాకీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి లో జరిగే హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెడ్ మిస్ట్రస్ సిస్టర్ సుజాత తెలియజేశారు. ఎంపికైన విద్యార్థి ని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్య ప్రకాష్ పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత,కరెస్పాండెంట్ సిస్టర్ రిన్సీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయని బృందం తల్లిదండ్రులు తోటి విద్యార్థులు అభినందించారు.

## రాష్ట్ర హ్యాండ్ క్రాఫ్ట్స్ డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్** : రాష్ట్ర హ్యాండ్ క్రాఫ్ట్స్ డైరెక్టర్ సోమశేఖర్ ను ఘనంగా సన్మానించారు. నంధ్యాల జిల్లా ఆళ్లగడ్డలో జరిగిన నేషనల్ హ్యాండ్ క్రాఫ్ట్స్ వీక్-2025 కార్యక్రమంల్లో అయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు భూమా అఖిల ప్రియా ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్ హ్యాండ్ క్రాఫ్ట్స్ డైరెక్టర్ లు, కూటమి నాయకులు పాల్గొని చేర్పించడం జరిగింది. అనంతరం వారు సోమశేఖర్ ను పూల మాలలతో శ్యాలువాతో ఘనంగా సన్మానం చేసారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం ఉన్నత పాఠశాల, మల్లాపల్లి ఉన్నత పాఠశాల మండలపల్లి ఉన్నత పాఠశాల లలో మాజీ యంపిపి విద్య ధరణి సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన యుటిఎఫ్ నాయకుల సమక్షంలో పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి మాట్లాడుతు రాబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణతను సాధించాడానికి స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు యుటిఎఫ్ నాయకులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ చింతా భాస్కర్ రెడ్డి, మండలపల్లి కన్నారెడ్డి, జయశంకర్ రెడ్డి, పుడ గుండ్లపల్లి సాయి, వృషభ దేవుడు నాగమణి, దేవాంగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### తాడిమర్రిలో అట్టహాసంగా
# మండల స్థాయి సైన్స్ ఫేర్

- ఆవిష్కరణలతో అదరగొట్టిన విద్యార్థులు - జిల్లా స్థాయికి ఆరుగురు ఎంపిక



తాడిమర్రి, మేజర్ న్యూస్ : స్థానిక తాడిమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్స్ ఫేర్ (విజ్ఞాన ప్రదర్శన) కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి వినూత్న ప్రయోగాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో తాడిమర్రి ఉన్నత పాఠశాలతో పాటు దాడి తోట, కునుకుంట్ల, పిన్నదరి, ఆత్మకూరు మరియు కేజీబీవీ తాడిమర్రి పాఠశాలల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్-చార్జ్ హెచ్.ఎం వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ ప్రదర్శనకు మండల విద్యాశాఖాధికారులు కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు స్థానిక కాలేజీ లెక్చరర్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఎంపికైన వారు: పావని, నవ్య శ్రీ, కౌసల్య - జడ్.పి.హెచ్.ఎస్, తాడిమర్రి,, వంశీకృష్ణ - జడ్.పి.హెచ్.ఎస్, పిన్నదరి, రాజేశ్వరి - కేజీబీవీ, తాడిమర్రి, ప్రవీణ్ - జడ్.పి.హెచ్.ఎస్ ఆత్మకూరు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను తాడిమర్రి పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యా కమిటీ సభ్యులు ఘనంగా అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా రాణించి మండలానికి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

### పల్స్ పోలియోను
## విజయవంతం చేయుట అందరి బాధ్యత

- ఆర్డీవో మహేష్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 21న ధర్మవరం పట్టణంలో పల్స్ పోలియోను విజయవంతం చేయుట అందరి బాధ్యత అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోతో పాటు ఇంచార్జ్ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చెన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు తో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ పోలియో రహిత ధర్మవరంగా అందరి సహకారంతో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 0-5 సంవత్సరాలలోపు పుట్టిన వారందరికీ కూడా ఈ చుక్కలను వేయించాలని, వారి భవిష్యత్తులో ఎటువంటి వ్యాధులు రావు అని వారు తెలిపారు. ఈ నెల 21వ తేదీన ఎవరైనా పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని వారు ఎవరైనా ఉంటే సిబ్బంది డిసెంబర్ 22వ తేదీ 23వ తేదీన ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు. రెండు పోలియో చుక్కలతో పోలియో పై విజయం సాధిస్తామని తెలిపారు. కుటుంబంలోని పిల్లల కు రక్షణ కల్పించడంలో తల్లిదండ్రులు ఎవరు తప్పులు చేయరాదని తెలిపారు. పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వండి పోలియోపై విజయం సాధించుటలో దేశానికి తోడ్పడాలని వారి పిలుపునిచ్చారు.

## బైక్ ఢీకొని మాజీ ఎంపీపీ
### కుంటిమద్ది రంగయ్యకు గాయాలు



చెన్నేకొత్తపల్లి:( మేజర్ న్యూస్) మండలంలోని ఎన్ఎస్ గేట్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మాజీ ఎంపీపీ కుంటిమద్ది రంగయ్య గాయపడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు రంగయ్య ఎన్ఎస్ గేట్ వద్ద రోడ్డు పక్కన నిలబడి బీరువా రిపేరీ పనుల గురించి మాట్లాడుతున్నారు.అదే సమయంలో చెన్నేకొత్తపల్లి నుంచి వెంకటాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భార్య, పిల్లలతో కలిసి ద్విచక్రవాహనంపై వేగంగా వస్తూ నిలబడి ఉన్న రంగయ్యను ఢీకొట్టారు. ఈ ఘటనలో రంగయ్య కింద పడిపోవడంతో ఆయన ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. బైక్ పై ఉన్న కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. గాయపడిన రంగయ్యను చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు.

# జలసౌధలో ఏపీఎస్ఐడిసి బోర్డు సమావేశం..

### ఉమ్మడి జిల్లాల వాణి వినిపించిన రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్..

### కరవు ప్రాంతానికి నిధులు.. నీళ్లు.. ఇవ్వాలని విజ్ఞప్తి..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** కరవు జిల్లాలైన అనంతపురం సత్యసాయి జిల్లాలకు నిధులు.. నీళ్లు.. అధికంగా కేటాయించాలని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కోరారు. గురువారం విజయవాడ జల సౌద ఇంజనీర్ ఇన్ చీఫ్ వారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ అధ్యక్షతన మూడవ బోర్డు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండాలపై బోర్డు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ సమావేశంలో పలు అంశాల గురించి గళం విప్పారు. కరవు ప్రాంతం అయినందున ఉమ్మడి అనంతపురం జిల్లాలకు నిధులు, నీళ్లు అధికంగా కేటాయించే విధంగా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎంతో సారవంతమైన నేల ఉన్న ఈ ప్రాంతాలకు సకాలంలో నీరు అందించగలిగితే రైతులు అత్యద్భుత దిగుబడి సాధించడంతోపాటు దేశంలోనే రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తారన్నారు. అలాగే ఇరిగేషన్ కు సంబంధించిన కార్యాలయాల్లో సిబ్బంది కొరతను కూడా భర్తీ చేయాలని పత్తి చంద్రశేఖర్ సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు, బోర్డ్ సభ్యులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, వి.గజేంద్ర, అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని, పైడిపాముల కృష్ణ కుమారి, గోళ్ళ లోకేష్, ముద్దవరం సంజమ్మ, కోటగిరి నారాయణరావు, మాదక పార్వతి, పట్టి చంద్రశేఖర్, అంగార రామ మోహన్, కర్రి సత్య గౌరీ, పెమ్మసాని నాగేశ్వరరావు, పల్లవల్ వెంకట సుధాకర రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# బెంగళూరు సంస్థతో జేఎన్టీయూఏ ఒప్పందం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఎక్సర్ ఇడి టెక్ ప్రైవేట్ లిమిటెడ్ బిహైండ్ టాటా మోటార్స్, బిటిఎం లేఅవుట్ బెంగళూరు కర్ణాటక వారి మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఈ ఎం ఓ యు ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్ ఎంప్లాయ్ లిటి, అపర్చ్ నిటీస్ ను మెరుపరచడానికి ఎమర్జింగ్ టెక్నాలజీస్ మీద ట్రైనింగ్ ఇవ్వబడుతుందని, విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, స్వయం ప్లస్ కోర్సుల కోసం కంటెంట్ డెవలప్‌మెంట్‌ను అందించడం కోసం ఒక సహకార ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడమే ఈ ఎం ఓ యు ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా అధ్యాపకులకు, విద్యార్థులకు పారిశ్రామిక అవగాహన పెంచే విధంగా శిక్షణా కార్యక్రమాలు, పరిశోధనా అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంచడం జరుగుతుంది తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. అధ్యాపకులు ప్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాముల ద్వారా అధునాతన టెక్నాలజీస్ మీద అవగాహన ఇవ్వడానికి ప్రోగ్రాం చేయబడుతుందని, ఎవరైనా అధ్యాపకులు స్వయం ప్లస్ ప్లాట్ ఫామ్ లో కంటెంట్ అభివృద్ధి చేయడానికి వీరు సహాయం అందిస్తారని. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ ఒప్పందం విద్యార్థులకు కొత్త అవకాశాలను తెలిపి వారి కెరీర్‌ను పురోగతి పథంలో నడిపించేందుకు దోహదం చేయనుంది అని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా అధ్యాపకులు విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, ఫ్యూచర్ స్కిల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ ఆచార్య సి. శోభా బిందు, డి ఏ పి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, సంస్థ తరపున డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గుర్రాల, సి.హెచ్. సుభాష్ చంద్ర బోస్, మేనేజర్ ప్రాజెక్టు, ఇంటర్ షిప్ బెంగుళూరు వారు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ



**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండలపరిధిలోని ఆపిలేపల్లి పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రీడాదుస్తులను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్ప తెలిపారు. మండల వ్యాప్తంగా పలుప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేడు కదరంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాగణంలో పలురకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో మండలవ్యాప్తంగా 10 పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. అందులో భాగంగా ఈక్రీడల్లో పాల్గొంటున్న అపిలేపల్లి పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు క్రీడాదుస్తులు అందించారు.

## పెన్షన్ల కోసం ఎదురుచూపులు

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగులు, విడో పెన్షన్లు , ఇతర కొత్త పెన్షన్లు కూడా మంజూరు కాకపోవడంతో మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు , కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా నూతన పెన్షన్లు మంజూరు కావడం లేదని అధికారులు ప్రజలకు బదులు ఇస్తున్నారు , గతంలో భర్తకు పెన్షన్ వస్తు చనిపోతే ఆ పెన్షన్ బదిలీ చేసేందుకు అవకాశం ఉందని అధికారులు పెన్షన్ అభ్యర్థులకు తెలుపుతున్నారు , కూటమి నాయకులు నూతన పెన్షన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు, పెన్షన్ లబ్ధిదారులు కోరుతున్నారు.

# ఇంటర్ విద్య సంస్కరణలపై అవగాహన సదస్సు..




అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో గురువారం ఇంటర్మీడియట్ విద్య మరియు పరీక్షల నిర్వహణలో నూతన సంస్కర్ణల ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.వి.ఈ.ఓ, ఆర్.ఐ.ఓ. ఎం.వెంకటరమణ నాయక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అవగాహన కర్తగా ఇంటర్మీడియట్ విద్య ఓఎస్డి వి.రమేశ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ సంచలకులు డా. సి సురేశ్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రఘునాథరెడ్డి, జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్ళు, లెక్చరర్స్ మరియు కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య ఓఎస్డి మాట్లాడుతూ నూతన విద్యావిధానం అనుసరించి ఇంటర్ విద్యలో చేపట్టిన సంస్కరణలు, ఐచ్ఛిక సబ్జెక్ట్, అదనపు సబ్జెక్ట్, ప్రశ్నప్రత్రాల రూపకల్పన, సిబిఎస్ఇ నమూనా పరీక్ష నిర్వహణ విధానము, సిలబస్ లో మార్పులు, నీట్, జె ఈ ఈ తదితర పోటీపరీక్షలకు అవసరమయ్యే మార్పులు, ప్రశ్నాపత్రాల కోడ్స్, విభిన్న సమాధాన పత్రాలను ఉపయోగించడం (ముఖ్యంగా 24 పేజీలు మరియు 32 పేజీలు), పరీక్షల నిర్వహణ, సమాధాన పత్రాల ప్యాకింగ్ ముఖ్యంగా బయాలజీ పేపర్ కు సంబంధించిన విషయాలు, పాత ప్రశ్నాపత్రాలు మరియు కొత్త ప్రశ్నాపత్రాలు పంపిణీ విద్యార్థుల విషయంలో, అన్నీ అంశాల పట్ల సంపూర్ణంగా అవగాహనను కల్పించారు. అవగాహన అనంతరం పలువురు సంధించిన ప్రశ్నలకు, సందేహాలకు పూర్తి స్థాయిలో ఆయన ప్రతిస్పందించి సందేహాలన్నిటిని నివృత్తి చేశారు.

### మెగా అంజాద్ పై పిడి యాక్ట్ అమలు..

# కడప సెంట్రల్ జైలుకు తరలింపు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జోకుపాలెం వీధిలో నివాసం ఉంటూ, రాయలసీమ సర్కిల్ ప్రాంతంలో వస్త్ర వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మెగా అంజాద్ పై తీవ్ర నేరాలకు పాల్పడిన వ్యక్తి అంటూ అతనిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు కదిరి డిఎస్పి శివన్నారాయణ, స్వామి పట్టణ సీఐ నారా యణరెడ్డిలు తెలిపారు. నకిలీ పత్రాల సాయంతో ఇతరుల భూములను కబ్జా చేయడం, గొడవలు ఇతర కేసుల్లో పాల్గొనడం, ప్రముఖ వ్యక్తులపై ట్విట్టర్ ఫేస్బుక్ సోషల్ మీడియాలో కించపరిచే విధంగా పోస్టులు, కామెంట్లు పెట్టడం ప్రజాశాంతికి భంగం కలిగించడం వంటి చర్యలకు పాల్పడినట్లు గుర్తించడం జరిగిందన్నారు. అలాగే కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ తో పాటు రాష్ట్రంలో అంజాద్ పై 15 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పిడిఎఫ్ కింద చర్యలు తీసుకొని గురువారం జైలుకు పంపడం జరిగిందన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ పోటీలకు ఎంపికైన కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల స్థాయి సైన్స్ ఫెర్ పోటీలు గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానిక కేరళ మోడల్ జిసిఆర్ హై స్కూల్ విద్యార్థులు నీటి వనరులను పరిరక్షించుకోవడం అనే విషయంలో యు.మణికంఠ (ఫిజిక్స్), ఎస్.ఆబిద్ (బయాలజీ) గైడ్ టీచర్ల సమక్షంలో పి. యశ్వంతి రెడ్డి, పి.జాఫర్ సాదిక్ తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జోస్ జోసెఫ్ ఎంపికైన విద్యార్థులను అభినందించి, ఇలాంటి అత్యుత్తమ ప్రతిభ జిల్లా స్థాయిలో కూడా కనబరచి ఉన్నతస్థాయికి చేరు కోవాలని ఆకాంక్షించారు. వీరితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.

## డాక్టర్ రామసుబ్బయ్య మృతి తీరని లోటు

### - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వైద్యరంగంలో విశేషమైన సేవలందించిన డాక్టర్ రామసుబ్బయ్య మృతి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి తీరని లోటని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గురువారం నగరంలో డాక్టర్ రామసుబ్బయ్య నివాసానికి వెళ్లి ఆయన మృత దేహానికి పరిటాల సునీత పూలమాలలు వేసే నివాళులర్పించారు. పరిటాల రవీంద్ర మరణం తర్వాత ఆయన వర్ధంతికి అనేక సార్లు వెంకటాపురంలో రెడ్ క్రాస్ సొసైటీ తరుపున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో తమకు వచ్చిన గుర్తింపుకు ప్రధానమైన కారణం డాక్టర్ రామసుబ్బయ్య అన్నారు. ఆయన జిల్లా వైద్య రంగానికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటాయని సునీత, శ్రీరామ్ అన్నారు.

## రామసుబ్బయ్యకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు ముఖ్య కారకులు, అనేక మంది ప్రజలకు తన వైద్య సేవలతో ఆరోగ్యాన్ని, అందించిన గొప్ప మానవతా మూర్తి, వైద్య వృత్తికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి ఆయనే సీనియర్ వైద్యులు రామసుబ్బయ్య ని అలాంటి వ్యక్తి గురువారం ఉదయం పరమపదించారని తెలిసి చాలా బాధ కలిగిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆదేవున్ని ప్రార్తిస్తున్నా అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, గాజుల శ్రీరాములు తో కలసి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు..

# రూ.లక్షల విలువ చేసే సామాగ్రి నిరుపయోగం

**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇది పరిస్థితి**
**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం**
**నోరు మెదపని అధికారులు**
**రోగుల కు మాత్రం డొంక సమాధానం**








**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కనీసం సీలు కూడా తీయని పరికరాలు లక్షలు విలువ చేసే పరికరాలను ఇలా డంపు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యాధికారుల దౌర్భాగ్యమైన పరిస్థితికి ఈ కథనం నిదర్శనం అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉన్న కనీసం నోరు మెదపని అధికార యంత్రాగం నిర్లక్ష్యానికి జవాబుదారీతనం లేని లెక్కలేని తనానికి తీవ్ర నిర్లక్ష్యం తోడు కావడంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో లక్షలకు లక్షలు విలువ చేసే విలువైన సామాగ్రిని కనీసం వినియోగించుకోలేని అసలు వాటిని ఓపెన్ కూడా చేయలేని పరిస్థితి దాపురించింది. ఆసుపత్రికి వచ్చే రోగులకు మాత్రం తమ డొంక తిరుగుడు మాటలతో ప్రజలను మభ్యపెట్టడం వారిని అత్యంత నీచంగా నికృష్టంగా మాట్లాడడం వారికి అలవాటుగా మారింది. పేద ప్రజల ప్రాణాలు అంటే వారికి ఏమాత్రం లెక్కలేని తనం ఉండడంతో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉందని తీవ్ర ఆవేదనను రోగులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మాత్రం ఆసుపత్రికి వరాల జల్లు పేద ప్రజల ప్రాణాలకు పెద్ద పీట వేస్తున్నామని ప్రగల్భాలు చెబుతూ రాష్ట్ర ప్రజానీకాన్ని జిల్లా ప్రజానీకాన్ని వారు పూర్తిగా మోసం చేస్తున్నారు. ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కోట్ల విలువైన నిధులను కేటాయించినప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందంటూ ఉన్నతాధికారులు యథేచ్ఛగా ఇక్కడి అధికార యంత్రాంగానికి సూటిగా ప్రశ్నిస్తున్నారు.

ఇక్కడి అధికార యంత్రాంగానికి ఏ మాత్రం ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకపోవడంతో ఇష్టమైన వ్యవహారంతో పేద ప్రజల ప్రాణాలతో వారు చెలగాటం ఆడుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్ల తరబడి గడుస్తున్న కేవలం ఓపి సేవలకు మాత్రమే పరిమితం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా అక్కడి వైద్యాధికారుల వ్యవహారం కొనసాగుతున్న వారు ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి నెలకొంది. నామ మాత్రపు విధుల వ్యవహారంతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం నెలకొంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు తమ నిర్లక్ష్యమైన వ్యవహారంతో ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేసారని దీనితో రోగులంటే వారికి లెక్కలేని తనం నెలకొందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చొరవ తీసుకొని నిరుపయోగంగా ఉన్న పరికరాలను సామాగ్రిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిడిపిలోకి చేరికలు..

- వైసీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో 11 కుటుంబాలు టిడిపిలో చేరిక...
-అభివృద్ధి నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తుంది..
-సొంత పార్టీ నాయకులను వేధింపులకు గురిచేసిన ఘనత వైసీపీ దే : ఎమ్మెల్యే సురేంద్రబాబు







**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఆకర్షితులై వైసీపీ పార్టీ నుండి టిడిపి పార్టీలోకి చేరికలు మొదలయ్యాయని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజావేదికలో పాపం పల్లి గ్రామానికి చెందిన 11 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కొల్లారప్ప, గొల్ల నరసింహప్ప, దాసప్ప, ఈరన్న, చిత్రలింగ తదితరులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే సురేంద్రబాబు అభివృద్ధిని చూసి, ఎమ్మెల్యేకు ఆకర్షితులై టీడీపీలో చేరామని పేర్కొన్నారు. టిడిపి పార్టీకు , ఎమ్మెల్యే నాయకత్వం బలపరచడానికి అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం ప్రజల గుండెల్లో స్థిర స్థాయికి నిలబడుతుందని, అభివృద్ధి కి ప్రజలు పట్టం కడుతున్నారని సంతోషం వ్యక్తపరిచారు. గత వైసిపి ప్రభుత్వం సొంత పార్టీ నాయకులపై, వేధింపులకు దౌర్జన్యాలకు గురిచేసిన ఘనత వైసిపి కే దక్కుతుందని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు, సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ పార్టీని వీడి , అభివృద్ధి చేస్తున్న నన్ను ప్రోత్సహించడానికి టిడిపిలో చేరుతున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ తలారి సోమశేఖర్, మార్కెట్ యాడ్ చైర్పర్సన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మల్లేపల్లి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదు..

- డీసీసీ అధ్యక్షులు ఎం.ఎచ్. ఇనాయతుల్లా ...



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని డీసీసీ అధ్యక్షులు ఎం. ఎచ్. ఇనాయతుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల పని దినాలు కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.దీని ద్వారా కోట్లాది మంది గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి లభించిందని ఈ పథకాన్ని కనుమరుగు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం తీసుకొచ్చిందని మండి పడ్డారు.మహాత్మా గాంధీ పేరు మార్చి వీబీ జీ రామ్ జీ అనే పేరు పెట్టారని మహాత్మ గాంధీని చంపిన గాడ్సే పేరు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం ఈ పేరు పెట్టిందని విమర్శించారు. భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మళ్లీ తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇది ఇలా ఉండగా నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అక్రమంగా దాఖలు చేసిన చార్జ్ షీట్ లపై విచారణను ధర్మాసనం తిరస్కరించి న్యాయస్థానంపై నమ్మకాన్ని పెంచిందనీ ఈ నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ న్యాయ వ్యవస్థలో న్యాయం బతికే ఉందని నిరూపణ జరిగిందని ఇనాయతుల్లా పేర్కొన్నారు.

# మోడల్ స్కూల్‌లో డిజిటల్ పాలన,ఈ ఫైలింగ్ పై అవగాహన



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ హిందూపురం, న్యాయపాలన, డిజిటల్ వల్ల వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులు డిజిటల్ పాలన, ఈ–ఫైలింగ్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.గురువారం సాయంత్రం మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డిజిటల్ పాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సురేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ–కోర్టులు, వర్చువల్ విచారణలు, ఈ–ఫైలింగ్ ద్వారా కేసులు వేగంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అన్నదాత రామిరెడ్డి , సామాజిక సేవకుడు శివ నాగజ్యోతి ప్రిన్సిపాల్ రమేష్ చలపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర లక్ష్య సాధన దిశగా జిల్లా కార్యాచరణ

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించేలా 2047 స్వర్ణాంధ్ర విజన్ - 10 సూత్రాల లక్ష్య సాధన ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు.గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండవ రోజు రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన 5వ జిల్లా కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పాల్గొని జిల్లా ప్రగతిపై సమగ్ర నివేదిక సమర్పించారు.

స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో అమలు చేస్తున్న కార్యాచరణ కార్యక్రమాలు, ప్రభుత్వం నిర్దేశించిన 10 సూత్రాల అమలు, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల పురోగతి, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు ఆదాయం పెంపుదలపై తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు. నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి కల్పన కార్యక్రమాలలో భాగంగా జాబ్ మేళాల నిర్వహణ, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, పరిశ్రమలతో అనుసంధానం ద్వారా ఉపాధి పెంపుపై జరుగుతున్న చర్యలను సమగ్రంగా వివరించారు.

రెవెన్యూ, ఆదాయార్జన శాఖల కార్యాచరణ, భూసంబంధిత సేవల్లో పారదర్శకత, ప్రజలకు వేగవంతమైన సేవల అందింపు, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజాసానుకులా అవగాహన పెంపుపై కృషి చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ముందస్తు చర్యలు గురించి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సమావేశంలో వివరించారు.జిల్లా సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా లక్ష్య సాధనకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

### బాలాజీ వైన్స్‌లో

# మళ్లీ అగ్నిప్రమాదం

**నెల గడవకముందే రెండోసారి.. పలు అనుమానాలు!**

తాడిమర్రి, మేజర్ న్యూస్: తాడిమర్రి మండల కేంద్రంలో కలకలం రేగుతోంది. బాలాజీ వైన్స్‌లో గురువారం తెల్లవారుజామున సుమారు 1:50 గంటల ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నెల రోజుల వ్యవధిలోనే ఒకే షాపులో రెండోసారి ప్రమాదం జరగడం స్థానికంగా పలు అనుమానాలకు తావిస్తోంది.బాలాజీ వైన్స్ వెనుక భాగంలో నివాసం ఉంటున్న ఎర్రమల మురళి ఇంటిలోకి ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన మురళి బయటకు వచ్చి చూడగా, అప్పటికే వైన్స్ షాపులో మంటలు చెలరేగడం గమనించాడు. వెంటనే స్థానికులకు సమాచారం అందించి, అందరూ కలిసి నీటితో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 1.70 లక్షల రూపాయల విలువైన మద్యం బాటిళ్లు అగ్నికి ఆహుతయ్యాయని సమాచారం. మంటల తీవ్రతకు షాపులోని ఫర్నిచర్, ఇతర వస్తువులు కూడా దెబ్బతిన్నాయి.బాలాజీ వైన్స్‌లో ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 23: గత నెలలో జరిగిన మొదటి ప్రమాదంలో లక్షలాది రూపాయల



నష్టం వాటిల్లింది. డిసెంబర్ 18: నెల గడవక ముందే మళ్లీ అదే రీతిలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తోంది."వరుసగా ఒకే షాపులో అగ్నిప్రమాదాలు జరుగుతుండటం వెనుక ఎవరైనా కావాలని చేస్తున్న కుట్ర ఉందా? లేక ఇతర కారణం వుందా అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించి, లోతైన విచారణ జరపాలని బాధితులు మరియు స్థానికులు కోరుతున్నారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు విన్నవించారు.

### జీవనజ్యోతి పాఠశాలపై

# చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ప్రభుత్వ నబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఏ బి సి డి ఈ సెక్షన్లు విభజించి నడుపుతున్న జీవనజ్యోతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య డిమాండ్ చేశారు. గురువారం ఎంఈఓ కార్యాలయంలో ఆఫీస్ అకౌంటెంట్ కు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని జీవన్ జ్యోతి పాఠశాల యాజమాన్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అదనపు సెక్షన్లు నడుపుతున్నారన్నారు. ఒక్కొక్క తరగతి గదిలో దాదాపుగా 50 నుంచి 60 మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం ఒక తరగతి గదిలో విద్యార్థులు 40 నుండి 42 మంది ఉండాలి నిబంధన తుంగలో తొక్కి పాఠశాల నడుపుతున్నారనీ ఆయన ఆరోపించారు. అర్హతలేని ఉపాధ్యాయులను ఏర్పాటు చేసుకొని తక్కువ జీతాలు ఇస్తూ తల్లిదండ్రుల నుంచి తల్లిదండ్రుల నుంచి భారీ ఎత్తున సొల్లు చేసుకుంటున్నారని సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ప్లేగ్రౌండ్ లేదు విద్యార్థులకు సరిపడి వాష్రూమ్లో కూడా ఆ యొక్క పాఠశాలలో లేవన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల సమయపాలన పాటించకుండా ఉదయం 8 నుండి సాయంత్రం 6:30 7:00 వరకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఎక్కువ గంటలు తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై మనో రుగ్మతకు గురయ్యే ప్రమాదముందన్నారు. కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జీవనజ్యోతి పాఠశాలపై మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే శాఖా పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎస్ బి నాయకులు జయవర్ధన్ మురళి అంజి తదితరులు పాల్గొన్నారు.

# విద్య తోపాటు ధైర్యం ఉండాలి..

**నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ నేటి విద్యార్థులకు విద్య తోపాటు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే ధైర్యం ఉండాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నారు. అనంతపురంలోని అరవిందనగర్ లో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు ఆమె.... హెచ్ డబ్ల్యు ఓ షహన్ తాజ్ అధ్యక్షతన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వివరించారు. దేవుడు మనకు ఇచ్చిన మానవ జన్మను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు నిత్యం తమ మనసులో ధైర్యాన్ని నింపుకొని చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మానవతను చాటుకున్న

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మానవతను మరోసారి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా పట్టణములోని పూజారి లక్ష్మయ్య (55) అను వ్యక్తి అనుకోకుండా మృతి చెందాడు. ఈ విషయాన్ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారికి స్థానికులు తెలిపారు. దీంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, డైరెక్టర్ రామకృష్ణ, విజయభాస్కర్, సభ్యులు వెంకటేష్, సోమశేఖర్, రాజు ఇతరులు అంత్యక్రియ ఏర్పాట్లను స్వయంగా నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా అంతిమయాత్రలు కూడా పాల్గొనడం జరిగింది. మృతి చెందిన వ్యక్తి రెండు సంవత్సరాల కిందట ఓ సప్లయర్స్ షాపులో పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడని తెలిపారు. ఇతనికి ఎవరూ లేకపోవడంతో అనాథగా మృతి చెందాడని తెలిపారు. మొత్తం మీద ఈ సేవా కార్యక్రమం చేపట్టినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి ఎల్ఓసి చెక్ పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ముందస్తుగా బాధితునికి ఎల్ఓసి చెక్ అందజేశారు. బుదిలి తండాకు చెందిన లక్ష్మీ రాం నాయక్ అనారోగ్యంతో వైద్య చికిత్స కోసం తిరుపతిలోని ఆసుపత్రి ని వెళ్ళగా చికిత్స చేయడానికి అయ్యే మొత్తంను వారు తెలపడం జరిగింది. అయితే తన ఆర్థిక పరిస్థితిని మంత్రి సవితమ్మ దృష్టికి బాధితునితో పాటు స్థానిక మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు తీసుకొని వెళ్లగా ఆమె వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.3లక్షలు ముందస్తు నిధుల చెక్ అంజూరు చేయించడం జరిగింది. మంజూరుయినా చెక్ బాధితునికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేనాయక్ నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ లు నిమ్మల చంద్ర, నరేష్, సుధాకర్ రెడ్డి, ఎంపిటిసి ఈఈ విమంజునాథ్, బ్రాహయ్య, రవి కుమార్, ప్రభు, ప్రతాప్ నాయుడుతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్

**- ఎంఈఓ -1 రాజేశ్వరి దేవి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల లో మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిష న్ను నిర్వహించడం జరిగిందని ఎంఈఓ -1 రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో 48 విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రయోగాలను కూడా చక్కగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి ప్రతిభ ఘనపరిచిన వారు జిల్లా లెవల్ కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. జిల్లా లెవల్ కు ఎంపికైన వారిలో ఎన్. గణేష్, ఈ భాగ్యలక్ష్మి, యు. నితీష్ కుమార్, వై హరినాథ్, జి చైతన్య, సీ తను శ్రీ, ఎం మధుచంద్ర, అలాగే ఇండిజువల్ విద్యార్థిగా ఎం మధుచంద్ర, ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళమునకు భారీగా తరలిరండి



**- హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పట్టణ అధ్యక్షుడు గుద్దిటి రామచంద్ర**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 21న నిర్వహించే హిందూ సమ్మేళనా కార్యక్రమానికి హిందువులందరూ భారీగా తరలి రావాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పట్టణ అధ్యక్షుడు గుద్దిటి రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరంలో జరుగునున్న ఈ సమ్మేళన కార్యక్రమం సమాజంలోని ఐక్యతకు హిందూ ధర్మం విలువల యొక్క పరిరక్షణకు ఆధారపడి ఉందని తెలిపారు. భవిష్యత్తులో స్ఫూర్తినిచ్చే వేదికగా ఈ కార్యక్రమము నిలుస్తుందని తెలిపారు. హిందువులను సంఘటితం చేసి, సమాజంలోని సమరసతను పెంపొందించేందుకు, స్వదేశీ భావన బలపరిచేందుకు, కుటుంబ విలువలు పెంపొందించేందుకు ఈ సమ్మేళనా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పట్టణ కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్, కోశాధికారి వంకదారి నాగరాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, యోగి సోమేశ్వర రెడ్డి, అన్నా లక్ష్మీనారాయణ, కిషోర్, దుశా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై సిపిఐ కలెక్టరేట్ దిగ్బంధం

- కలెక్టరేట్లోకి చొచ్చుకెళ్లేందుకు వందలాదిమంది సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ప్రయత్నం
- అడ్డుకున్న పోలీసులు, పరిస్థితి ఉద్రిక్తం
- కార్పొరేట్ల చేతుల్లోకి ప్రభుత్వ ఆసుపత్రులు వెళితే... పేదలకు వైద్యం మర్చిపోవాల్సిందే
- కూటమి ప్రభుత్వంపై సిపిఐ నేతల ధ్వజం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్%–%ప్రైవేట్ పా ర్టనర్షిప్ (పీపీపీ) పేరుతో ప్రైవేటీకరణ చేయాలన్న కూటం ప్రభుత్వాన్ని నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం అనంతపురం కలెక్టరేట్ ను దిగ్బంధించారు. వందలాదిమంది సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల నాయకులు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టర్ ను కలిసేందుకు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులను, కార్యకర్తలు పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు పోలీసులకు, సిపిఐ నాయకులు, కార్యకర్తలకు తోపులాట చోటుచేసుకుంది. అనంతరం కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా జరిగిన ఆందోళనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ మాట్లాడుతూ పీపీపీ విధానం అమలైతే ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లి ఉచిత వైద్య సేవలు క్రమంగా కనుమరుగవుతాయని హెచ్చరించారు. డిపాజిట్లు, భారీ ఖర్చుల కారణంగా పేదలు, బడుగు వర్గాలు వైద్య చికిత్సకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన వైద్య కళాశాలలను ప్రైవేటు భాగస్వామ్యానికి అప్పగించడం వల్ల ప్రభుత్వ భూములు, భవనాలు, మౌలిక సదుపాయాలు దీర్ఘకాలం పాటు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. యాజమాన్య కోటాలో భారీ ఫీజులు విధించడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని విమర్శించారు. ప్రభుత్వ వైద్య, విద్యకు శాపంగా మారిన జీఓ నంబర్లు 107, 108, 590లను తక్షణం రద్దు చేయాలని సీపీఐ జగదీష్ డిమాండు చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. జాఫర్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కళాశాలలు ఉంటాయని ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించి వేల కోట్ల విలువైన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటు శక్తులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని చెప్పిన కూటమి పెద్దలు .. అధికారంలోకి రాగానే పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి.. కార్పొరేట్ పెద్దలకు దోచి పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, ఈ విధానాన్ని విరమించుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యకార్యక్రమంలో సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె.రాజారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. గోపాల్, ఎన్. శ్రీరాములు, తలారి నారాయణస్వామి, ఎ. పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, జి. సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, మేకల రమేష్, ఎం.నాగార్జున, ఈ.కుళ్లాయిస్వామి,పెద్దయ్య,జి.చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పుస్తకావిష్కరణ కార్యక్రమం

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో హోం నందు గురువారం అల్లూరికి అండగా నిలిచిన ఫజు ల్లుల్లా ఖాన్, షేక్ మదీనా అనే గ్రంధాన్ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు ఆవిష్కరించడం జరిగింది.సందర్భంలో మతసామరస్యాన్ని పెంపొందించే మరియు దేశ సమగ్రతను కాపాడే విధంగా అనేక పరిశోధనలు చేసి అనేక గ్రంథాలు రచనలు చేసిన సయ్యద్ నసీర్ అహ్మద్ గ కృషిని అభినందించారు.కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చింతా నాగరాజు, బంజారా ఉద్యోగ సంఘం నాయకులు నాగరాజు నాయక్, మెప్మా గౌరవాధ్యక్షులు సాలేహ, వైయస్ఆర్టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంషీద్, శ్రీనివాసులు రెడ్డి, తాహెర్, ధనుంజ య ,జమీర్, ఖాజా మొయిద్దీన్, ముంతాజ్ అలీ, మల్లికార్జున చాంద్ బాషా ,రవీందర్ రెడ్డి ,మధు ,హిదాయతుల ,అయూబ్, మొహమ్మద్ అలీ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## పట్టణ యు టిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మధుసూదన్, రెడ్డి రాజేష్ ఎన్నిక



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో హోం నందు ఐక్యఉపాధ్యాయ ఫెడరే షన్ పట్టణ నూతన కమిటీని జిల్లా కోశా ధికారి డి.శ్రీనివాసులు అధ్యక్షతన ఎన్నికల అధికారి సునీల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహెర్ వలి వ్యవహరించారు. పట్టణ గౌరవాధ్యక్షులుగా ఎస్. షమీమ్, అధ్యక్షులుగా సి మధు సూదన్,ఉపాధ్యక్షులుగాబి. అనిత, పి.వెంగమనాయుడు ప్రధాన కార్యదర్శిగా ఇ.రెడ్డిరాజేష్ బాబు, కోశాధికారిగా పి.మానస, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎస్. భార్గవ్, ఎన్. పవన్ కుమార్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.సుధాకర్, కార్యదర్శులుగా జాబిఉల్లా,అనిల్ కుమార్,హరవింద్ కుమార్, మొహిద్దీన్ , ఇర్ఫాన్ అలీ,వనజ ఎన్నికయ్యారు.యూటీఎఫ్ మున్సిపల్ పాఠశాలలలో విద్యార్థుల నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలి, మున్సిపల్ పరిధిలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలకు తగిన సౌకర్యాలను కల్పించాలి, మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి, పిఆర్సీ కమిషన్ను నియమించాలని, పదవ తరగతి వందరోజుల ప్రణాళికలో సెలవు దినాలను మినహాయించాలి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. వీరికి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, సంతోష్ కుమార్, రవివర్ధన్ రెడ్డి, ఖాజా మోహి.యోద్దీన్, నాగేంద్ర , ఫయాజ్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## సాదా బైనామా వేగవంతం చేసి, రైతులకు న్యాయం చేయడం ప్రభుత్వ లక్ష్యం

- తహసిల్దార్ లక్ష్మీనరసింహం




**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 18:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాదా బైనామా (రిజిస్టర్ కాని) వ్యవసాయ భూముల క్రమబద్ధీకరణ గడువును డిసెంబర్ 31, 2027 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విషయం తెలిసిందే, ఇందులో భాగంగా మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామ సచివాలయం ప్రాంగణం నందు తాసిల్దార్ లక్ష్మీనరసింహ నేతృత్వంలో సాదా బైనామా గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నాగవనపల్లి మంజునాథ్, మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి తోటి నాయకులతో కలిసి హాజరయ్యారు. పరి మాట్లాడుతూ సాదా బైనామా ద్వారా 2024 జూన్ 15 లోపు కొనుగోలు చేసిన చిన్న, సన్నకారు రైతులు తమ భూమిని రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. అలానే స్టాంప్ డ్యూటీలో మినహాయింపులు లభించనున్నాయి. ఇది రైతులకు పెద్ద ఊరటనిచ్చే అంశమన్నారు. మరియు తాసిల్దార్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ సాదా బైనామా దరఖాస్తు గడువును 2027 డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని, చిన్న, సన్నకారు రైతులు (చిన్న, సన్నకారు కౌలుదారులు), గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు కొన్నవారు మాత్రమే అర్హులన్నారు. గతంలో 2024 జూన్ 15 వరకు కొనుగోలు చేసిన భూములకు మాత్రమే అవకాశం ఉండేది. దీనివల్ల ప్రయోజనాలు రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీలో మినహాయింపులు లభిస్తాయని తెలిపారు. కొన్ని సాదా బైనామా లబ్ది పొందాలంటే అర్హతలు కూడా ఉన్నాయని అవి ఆదాయపు పన్ను చెల్లించని వారు, నాలుగు చక్రాల వాహనం లేనివారు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రు.10,000 లోపు ఆదాయం ఉన్నవారు వంటి షరతులు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విల్సెంట్ ఫాల్, పంచాయతీ కార్యదర్శి హొగానంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరుపాక్షి, సర్పంచ్ సదానంద గౌడ్, జి టీ అనిల్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పందిపర్తి లో నూతన ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు

### ప్రజల ఋణం తీర్చుకోవడం మా లక్ష్యం...సర్పంచ్ ఎర్రమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పందిపర్తిలో వీధిదీపాల మార్పులు చేస్తు న్నారు. సర్పంచ్ ఎర్రమ్మ,ర్పంచ్ తనయుడు గజేంద్ర దగ్గర ఉండి ప్రతి విద్యుత్ స్థంభానికి నూతన ఎల్ఈడి బల్బులు వేయించడం జరుగుతుంది. పందిపర్తి లో రెండు రోజుల్లో 50 వీధి దీపాలు వేయిస్తామని, తరువాత మంచిపల్లి లో ఎల్ఈడి లు వేయి స్తామన్నారు. గజేంద్ర, తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజల ఋణం తీర్చుకోవడమే తమ లక్ష్యం అన్నారు.గ్రామంలో నూతన ఎల్ఈడి బల్బుల వెలుగుతో గ్రామస్తులు సర్పంచ్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూడేరులో రెడ్ సప్లయర్స్ ప్రారంభం



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల కేంద్రంలో ప్రొఫెటర్ మనముల ఆదినారాయణ, కూడేరు పోలీస్ స్టేషన్ పక్కన సప్లయర్ షాపును బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమమునకు విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్న, మాజీ ఎంపీటీసీ సంగప్ప, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు రాజు, లక్ష్మన్న ముఖ్యఅతిథిగ పాల్గొని రిబ్బన్ కట్,చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతి యువకులు స్వయం ఉపాధి కొరకు తమ సొంత కాళ్ళపై నిలబడే విధంగ ఇటువంటి వాటిని నిర్ణయించుకుని సొంత జీవనం గడిపే విధంగ ముందుకు రావాలని భవిష్యత్తులో సప్లయర్స్ షాపు తో పాటు, హోటల్స్, జనరల్ స్టోర్స్, బట్టల వ్యాపారాలు, వివిధ రకాల స్వయం ఉపాధి పథకాలతో పాటు సొంత వ్యాపారాలు పెట్టుకొని ముందుకు పోయి తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగాతీర్చిదిద్దుకోవాలని పెద్దన్న అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు స్వయం ఉపాధి పథకం కింద నిరుద్యోగ యువతీ యువకులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్నతో పాటు, ఆంధ్రప్రభ విలేకరి ఎర్రి స్వామి, విశాలాంధ్ర విలేఖరి కిచారి ఎర్రి స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎర్రి నాగప్ప, రాజు, లక్ష్మన్న, కరుట్లపల్లి గోవిందు,ఎం ఎస్ పి కో కన్వీనర్ కుంటప్ప గారి వన్నూరు స్వామి,ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షులు కమ్మూరు రాము, విహెచ్పిఎస్ కలగల ముత్యాలు,, మాల మహానాడు అధ్యక్షుడు పరమేష్, ముద్దులాపురం సత్తి,దాసరి గణేష్, సప్లయర్స్ షాప్ యాజమాన్యులు మనువుల బ్రదర్స్ ఆదినారాయణ, ఎర్రి స్వామి, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం హర్షించదగ్గ విషయం

- ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడుల జాతర
-పెట్టుబడుల విషయంలో ప్రపంచ దేశాలు ఏపీ వైపు చూస్తున్నాయి
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వ్యాఖ్యలు



**మడకశిర, మేజర్ న్యూస్:** దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రావడం హర్షించదగ్గ విషయం అని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని ఉన్న బాలాజీ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తొలుతగా మడకశిర ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాద్ ను టెక్నికల్ హబ్ గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇతర రాజకీయ నాయకులకు భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు పెట్టుబడులు కోసం వెళ్లి పరిశ్రమలను తీసుకువచ్చారన్నారు. తద్వారా "సీఈఓ చీఫ్ మినిస్టర్ గా పిలవడం జరిగిందన్నారు. కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా క్యాబినెట్ సమావేశాలలో వాటిని ఆమోదించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని ది ఎకనామిక్ టైమ్స్ చంద్రబాబు నాయుడుని బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడం, ప్రకటించిన అవార్డును మార్చి నెలలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామ చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి వారి ధ్వారా ఎంపిక చేసిందన్నారు, ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపారవేత్తలకు సరళీకృతమైన విధానం తీసుకువచ్చి పెట్టుబడులు వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పార్కులను ఏర్పాటు చేసి, పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో పెనుగొండ కియా పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు., కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేలాదిమంది ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. నియోజకవర్గం నుంచి వందల బస్సుల్లో కియా పరిశ్రమకు యువతీయువకులు ఉద్యోగాలకు వెళుతున్నారన్నారు. అందులో భాగంగానే మడకశిర ప్రాంతంలో సోలార్ హబ్, డిఫెన్స్ పరిశ్రమ, వంటి ఇతర పరిశ్రమలు రావడం వల్ల విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, నియోజకవర్గంలో వలసలను అరికట్టవచ్చు అన్నారు, జగన్మోహన్ రెడ్డి పాలనలో కేవలం దోచుకున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి చేసింది శూన్యం, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలను హింసించి ఇతర రాష్ట్రాలకు పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కి బిజినెస్ ది రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ వచ్చినట్టుగా ఉందన్నారు. మరో 20 సంవత్సరాలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేస్తే రాష్ట్ర రూపురేఖలు మారుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగరాజు, దేవాలయ కమిటీ మెంబర్ నరసే గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను
# జయప్రదం చేయండి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు ఏడాది డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ. ఓబులు పిలుపునిచ్చారు . గురువారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామపంచాయతీలోని జంగాలపల్లి ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులతో కలిసి సిఐటియు జెండా ఆవిష్కరించి .. అఖిల భారత మహాసభ కరపత్రాలను జి ఓబులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నిల రామాంజనేయులు మాట్లాడుతూ జంగాలపల్లి ఫుడ్ కార్పొరేషన్ గోడౌను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, గోడౌన్ లో దాదాపు 500 మంది హమాలీలు పనిచేస్తుండేవారని, బిజెపి అధికారంలోకి వచ్చాక గోడౌన్ మూతపడే స్థితికి చేరుకుందని, ఇక్కడ పనిచేసే కార్మికులు ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నారని, కార్మికుల సమస్యలపై అఖిలభారత మహాసభలలో చర్చించనున్నట్లు వారు తెలిపారు. సిఐటియు స్వాతంత్ర ఉద్యమంలో పుట్టిందని, కార్మిక వర్గ ఆశయ సాధన కోసం అంకితభావంతో ట్రేడ్ యూనియన్ అని, ఎన్నో కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించి అనేక విజయాలను సాధించిందని తెలిపారు. విశాఖ వేదికగా జరిగే సిఐటియు మహాసభలకు దేశ నలుమూలల నుంచి సిఐటియు నేతలు హాజరై, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధన కోసం భవిష్యత్ పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీలు నార్పరెడ్డి, చిన్న రాయుడు, సన్నప్పయ్య, గోపాల్, పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కదిరి విద్యార్థుల విజయకేతనం

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్థాయి విజయవాడలో జరిగిన యువజన ఉత్సవాలలో కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సైన్స్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఈ యువజన ఉత్సవాలు జిల్లా స్థాయిలో నవంబర్ 20 న కదిరిలో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కదిరి విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్ ల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ భాగాలలో బహు మతులు సాధించి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కి మంచి పేరు తీసుకొచ్చారు. ఇక్కడ జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు గురువారం రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించారు. కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు మొదట బహుమతి సాధిం చారు. దీనికి కళాశాల ప్రిన్సిపాల్ కే. రమా, విభాగాధిపతులు పి. భాస్కర్ , సహారాభాను, మహబూబ్ బాషా, ఇతర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# ఆగని చెట్ల నరికివేత

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి
### భారీగా ముడుపులు అందాయని ఆరోపణలు





**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 18:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చెట్ల నరికివేత వ్యవహారం రోజురోజుకు తీవ్ర మలుపులు తీర్పుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో చెట్ల నరికిపే వ్యవహారం మితిమీరి పోయింది. ఫారెస్ట్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఇక్కడి అధికారుల ధన రుణ దహానికి ఏ మాత్రం అడ్డు లేకుండా పోయిందంటూ విమర్శిస్తున్నారు. ప్రధానంగా చెట్లను పెంచాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి అంటూ ప్రగల్భాలు పలికే అధికార యంత్రాంగం యదేచ్చగా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో యదేచ్చగా చెట్లను కొట్టేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు భారీ స్థాయిలో ముడుపులు అందుకోవడంతో వారి అవినీతి అక్రమాల నేపథ్యంలోనే ఈ వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. దీనికి సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అత్యంత పకడ్బందీగా బహిరంగ మార్కెట్ కు తరలించి గుట్టుచప్పుడు కాకుండా భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని విమర్శిస్తున్నారు. కేవలం మాటలు చెప్పేందుకు మాత్రమే నీతులు చెబుతుంటారు తప్ప పాటించడం మాత్రం ఏమాత్రం వారు పాటించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## కార్మికుల కష్టాలు తీర్చేందుకే రైన్ కోట్లు పంపిణీ



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఎండకు వానకు ఎన్నో కష్టాలు పడుతున్న కార్మికుల కష్టాలు తీర్చేందుకే రైన్ కోట్లు పంపిణీ చేసినట్లు వ్యక్తులు పేర్కొన్నారు. గుంతకల్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, రోటరీ క్లబ్ నిర్వాహకుల కోరిక మేరకు దాతలు చికోరి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సత్రశాల జగదీష్ గుప్తా మునిసిపల్ సానిటరీ సిబ్బందికి గురువారం ఉచిత రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మునిసిపల్ సానిటరీ సిబ్బంది ఎండ, వానలకు తడిసి పట్టణ పరిశుభ్రతకు కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకుని వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చి రైన్ కోర్టు అందించిన శ్రీ సత్రశాల జగదీష్ గుప్తా, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. గతంలో గుంతకల్ మున్సిపాలిటీ చాలా అద్వాన స్థితిలో ఉండేదని, ఇప్పుడు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సూచనలతో టీం వర్క్ తో మున్సిపల్ సానిటరీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది వారు సమిష్టిగా పనిచేస్తూ గుంతకల్ మున్సిపాలిటీ పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో విజయం సాధించడం జరిగిందని తెలిపారు. సానిటరీ సిబ్బంది రోజు వారి దినచర్యలో భాగమయ్యారు మన పరిసరాల పరిశుభ్రత ఉండడంవల్ల ప్రజలు అనారోగ్యా పాలు కారని కొనియాడారు. మున్సిపాలిటీ మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దుకొని రాష్ట్రంలోనే క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాలిటీగా పేరుపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి, రోటరీ క్లబ్ అధ్యక్షులు సుధీర్ కార్వా, కార్యదర్శి రవికుమార్ ఆచారి, తెదేపా నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబుకు రావడం పై నాగవనపల్లి మంజునాథ్ హర్షం



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 18:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించిండం ఎంతో తెలుగుదేశం పార్టీ నాయకులుగా ఎంతో గర్వించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగమనపల్లి మంజునాథ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో పెట్టుబడులు, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించినందుకు ఈ గౌరవం దక్కడం మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అమెరికాలో రైతులు సరైన ధరలు లేకపోవడం వల్లే చైనా–అమెరికా వాణిజ్య యుద్ధం, మరియు జాన్ డీర్ వంటి కంపెనీల రిపేర్ ఆంక్షల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వార్తలు వస్తున్నాయి. దీనితో వారు ప్రభుత్వ సబ్సిడీల కోసం ఎదురుచూస్తున్నారని, ఆ వ్యవస్థలన్నింటికీ పుష్కలంగా అవకాశాలు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుకు "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డును ఎకనామిక్ టైమ్స్ ప్రకటించిందని దీనికి కారణం ఆయన నాయకత్వంలో రాష్ట్రం పెద్ద ఎత్తున దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించిందని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలానే భారతదేశంలోని ఇతర వ్యాపార పురస్కారాలు గతంలో ఎకనామిక్ టైమ్స్ అవార్డులలో, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ (2024), నైరాత్రి (2023), మరియు నిర్మలా సీతారామన్ (2021) వంటివారు బిజినెస్ రిఫార్మర్ అవార్డులు అందుకున్నారని తెలియజేశారు. దేశం ఎంతో గర్విస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గ్రహీతకు ఇవే మా శుభాకాంక్షలు అని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్ తెలిపారు.

## కుట్టు మిషన్ల పంపిణీ



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం అరవకూరు గ్రామనికి..80 మంది మహిళలకు సబ్సిడీ క్రింద కుట్టు మిషన్లు అరవకూరు టీడీపీ నాయకులు.. ఆధ్వర్యంలో గురువారం అరవకూరు కమ్యూనిటి హాల్ దగ్గర పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ.. కుట్టు మిషన్లు అందించినందుకు గాను పయ్యావుల కేశవ, పయ్యావుల శ్రీనివాసులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు. టీడీపీ నాయకులు కార్యకర్తలు యువత అందరూ పాల్గొన్నారు.

# దేవుడి భూములు వదల్లేదు

## - భూముల అక్రమాలపై పెద్ద ఎత్తున గ్రీవెన్స్ లో ఫిర్యాదులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అత్యంత విలువైన ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వం ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన స్థలాలతో పాటు దేవుని భూములు సైతం అక్రమంగా ఆక్రమించుకున్నారని గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీకోసం.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు పార్టీల చెందిన నాయకులు ప్రజలు ఫిర్యాదులు చేశారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్సు సుమారు 300 వరకు ఫిర్యాదులు అందాయి. మండల పరిధిలోని గుంజేపల్లి గ్రామంలోని కన్యకల గొంది శివాలయం కు చెందిన సుమారు 46 ఎకరాలు, ముస్లిం ప్రార్థన స్థలానికి సంబంధించి న 13 ఎకరాలు మొత్తం 58 ఎకరాలు దేవుని భూములకు సంబంధించి సుమారు 20 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా వారి పేరిట ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని సంబంధిత గ్రామస్తులు కూటమి నాయకులతో కలిసి ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. 896, 5 సర్వే నెంబర్లు గల భూమిని గతంలో ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇవ్వగా వాటిని కొందరు ఆక్రమించు కొనివిక్రయించుకుంటున్నారని, రాళ్ల అనంతపురం క్రాస్ నందు గల ప్రభుత్వ భూమిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రాంతంలో నిరుపేదలకు కేటాయించిన ప్రభుత్వ భూములు నకిలీ పట్టాలతో కొందరు స్వాధీనం చేసుకున్నారని, అదే ప్రాంతంలో భవిష్యత్తు అవసరాల కోసం, క్రీడా ప్రాంగణ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించుకున్నారని, గుంజేపల్లె పాలెం సర్వే నెంబర్ 833,-14 లో రెండు ఎకరాలు, దొరిగల్లు పొలం సర్వే నెంబర్ 1359 లో 4.70 ఎకరాలు, కేజీబీవీ సమీపంలోని 11 89 సర్వేనెంబర్ ఒక ఎకరం భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని రాజకీయ పక్షాల నాయకులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. పట్టణంలో నూతనం గా నిర్మిస్తున్న మురుగు కాలువల ద్వారా ప్రవహించే మురుగునీటిని స్థానిక చెరువు లోకి మళ్ళించారని తద్వారా సాగుకు, పశువులకు పక్షులకు నష్టం కలుగుతుందని నీటి కాలుష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మురుగునీటిని చెరువు లోకి మళ్లించకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ముదిగుబ్బ- పుట్టపర్తి జాతీయ రహదారి కారణంగా పట్టణ శివారులో గల కోట్లాది రూపాయల విలువ చేసే భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తక్కువగా ఉందని, ప్రస్తుత మార్కెట్ ధరల మేరకు పరిహారం అందించాలని బాధ్యత రైతులు వినతిపత్రం అందజేశారు. స్థానిక పంచాయతీ కార్మికులకు జీతాలు, సౌకర్యాలు పెంచాలని వినతిపత్రం అందజేశారు. గిరిజన సామాజిక వర్గ సంక్షేమం, సౌకర్యాల నిమిత్తం దొరిగల్లు పొలం 13 28 సర్వేలో గల ప్రభుత్వ భూమి నుండి ఐదు ఎకరాలు గిరిజనుల సౌకర్యార్థం కమ్యూనిటీ భవనం, ఫంక్షన్ హాల్, సంత్ సేవాలాల్ మహరాజ్ దేవాలయ ప్రాంగణానికి కేటాయించాలని అఖిలభారత బంజారా సేవా సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. గత వైకాపా ప్రభుత్వంలో పట్టణ శివారులోని కోట్లాది రూపాయల విలువ చేసే భూములను రాజకీయ నాయకులు ఆక్రమించుకున్నారని వాటిని స్వాధీనం చేసుకోవాలని పలువురు వినతిపత్రం అందించారు. దశాబ్దాలుగా పట్టణ, పట్టణ పరిసర ప్రాంతాలలోని అత్యంత విలువైన భూములను ప్రభుత్వం చుక్కల భూమిగా నమోదు చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాటిని సత్వరమే తొలగించాలని పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని హిందువుల సౌకర్యార్థం స్మశాన వాటిక కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర,క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్. రాష్ట్ర రైతు సేవా సంఘం కార్యదర్శి రమేష్ బాబు, బిజెపి నాయకులు సోమల ప్రకాష్. కోట్ల బాబి, నారాయణస్వామి, సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు, సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, మండల ఆవాజ్ కమిటీ అధ్యక్షులు బాబ్జాన్, బండల వెంకటేష్, పలువురు కూటమి నాయకులు, ప్రత్యేక అధికారి ఖతిజున్ కుబ్రా, తహసీల్దార్ మునిస్వామి, వివిధ శాఖల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీచౌడేశ్వరి అమ్మవారి రథోత్సవానికి విద్యుత్ సమస్య పరిష్కారం

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన చౌడేశ్వరి దేవి శ్రీ అమ్మవారు బ్రహ్మోత్సవాలలో భాగంగా చౌడేశ్వరి దేవి గుడి దగ్గర నుండి పుర వీధుల్లో కూడా చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల రథం వెళ్లడానికి దారికి అడ్డంకున్న చిన్న చిన్న బంక్స్ ట్రంక్ పెట్టెలు చిన్న చిన్న బిల్డింగ్స్ పైన ఉన్న కరెంటు స్తంభాలు కరెంటు వైర్లు తొలగించారు. వోల్టేజ్ ప్రాబ్లం ఉన్నచోట రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని కరెంటు కదిరి డివిజన్ ఇంజనీర్ కమ్మనేని కృష్ణదేవ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏడి ఓబులేష్, ఏ ఈ చంద్ర నాయక్, ఎల్ ఐ బాలరాజు, లైన్ మాన్ భాస్కర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తమ రెడ్డి, టిడిపి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి, గుండువారిపల్లి, మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ప్రజా దర్బార్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను తీర్చాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న కార్యక్రమం విధితమే.. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని హీరేహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు హాజరుకానున్నట్లు తెలిపారు.. సందర్భంగా ప్రజా సమస్యలు ఉన్నవారు తమ సమస్యలు చెప్పుకునే పరిష్కరించే దిశగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మోహన్ రెడ్డి పేర్కొన్నారు.. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కన్వీనర్ తెలియజేశారు..



## రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రైతాంగ సమగ్ర అభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి కూటమి ప్రభుత్వం పలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోందని అందులో భాగంగా రైతులకు అవసరమైన నాణ్యమైన యూరియాను అందివ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మలకవేమల పంచాయతీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పంటి మల్లికార్జున తెలిపారు. గురువారం మండల పరిధిలోని సానేవారిపల్లి రైతు సేవా కేంద్రం ద్వారా స్థానిక రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన యూరియా ఆయన రైతులకు పంపిణీ చేశారు. 48 కేజీల బస్తా 250 రూపాయలకు విక్రయించినట్లు ఆయన తెలిపారు. రైతాంగానికి అవసరమైన పనిముట్లు, ఎరువులు క్రిమిసంహారక మందులు, సలహాలు సూచనలు రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గుప్తా వెంకట్ నాయుడు, సురేందర్ నాయుడు, సూరి, నాగరాజు, సూర్యనారాయణ, గంగాద్రి, నబి రసూల్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో టిడిపి బలోపేతమే నా లక్ష్యం

### నూతన టీడీపీ మండల కన్వీనర్ మేడ శంకర్



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే తన కర్తవ్యం, లక్ష్యమని త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో 17 పంచాయతీలలో టిడిపి జెండాను ఎగరవేస్తామని నూతన తెలుగుదేశం పార్టీ మండల మేడా శంకర్ అన్నారు. తనను మండల కన్వీనర్ గా ఎంపిక చేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని, పేద ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అదే విధంగా చేస్తామని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తలకు ఏ సమస్య ఉన్నా తన వంతు పరిష్కారానికి కృషి చేస్తానని పార్టీ అభివృద్ధి తన లక్ష్యమని తనకిచ్చిన పార్టీ బాధ్యతలను శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని మండల టిడిపి నాయకులు కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అందరినీ కలుపుకొని టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## నేడు కుమ్మర వాండ్లపల్లిలో ప్రజా దర్బార్ కార్యక్రమం

### హాజరుకానున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు శుక్రవారం కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి సచివాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరు కావడం జరుగుతుందని, పంచాయతీలో ని ప్రజలు తమ సమ స్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు తో పాటు ఆధార్ కార్డు సెల్ ఫోన్ నెంబర్ అర్జీకి జతపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## టిడిపి నూతన మండల కన్వీనర్ ఘన సత్కారం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నూతనంగా తెలుగు దేశం పార్టీ ఎన్పీకుంట మండల కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన మల్లం శ్రీరాములు నాయుడుకి గురువారం వారి నివాసం వద్ద కే.మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి దృశ్యాలు వలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు ధన్యవా దాలు తెలియజేస్తూ శ్రీరామనాయుడుకు బాధ్యతలను సర్పంచ్ పదవి నుండి ఎన్.పి. కుంట మండల కన్వీనర్గా నియమితులైన శ్రీరాములు నాయుడు హృదయ పూర్వక అభినందనలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా, ఆయన అర్హతను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అలాగే, కార్యకర్తలను ప్రోత్సహిస్తూ గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్. సుధాకర్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి చంద్రరెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సుధాకర్ నాయుడు, వెంకటరమణారెడ్డి, శంకర్ రెడ్డి, వెంకట రమణ, చిన్న అంజన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడిలో అందించే పోషకాహారాలు సక్రమంగా అందించండి.. ఎమ్మెల్యే అమిలినేని

### తెలుగుదేశం ప్రభుత్వమే అంగన్వాడిలకు మూడు సార్లు వేతనాలు పెంచి అండగా నిలిచింది..



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** కేంద్ర ప్రభుత్వం అండదండలతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒకే స్టేజ్ మీద ఉన్నప్పుడు అంగన్వాడీలు వాళ్ల ఎదురుగా ఉంటే తప్పకుండా మీ జీవితాల్లో మరింత వెలుగులు వస్తాయని, మొన్న జరిగిన కానిస్టేబుల్ నియామక పత్రాల అందజేత సందర్భంగా కానిస్టేబుల్ స్టైఫండ్ కేవలం 4500 గా ఉందని తెలిసిన వెంటనే వారికి నెలకు 12000 రూపాయలు అందించనున్నట్లు ప్రకటించారు అంటే అది వారి పనితనానికి నిదర్శనమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..బుధవారం ప్రజావేదిక లో కళ్యాణదుర్గం, కంబదూరు సెక్టార్ల అంగన్వాడీలకు 5జి స్మార్ట్ ఫోన్లు, ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని వారికీ 5జి మొబైల్ ఫోన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మోరెపల్లి చౌలం మల్లికార్జున, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ల లక్ష్మీదేవి రమేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డికే రామాంజనేయులు, సీడీపీఓలు లక్ష్మీప్రసన్న, పద్మావతి, మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెట్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చెయ్యాలి..

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య డిమాండ్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** 2010కి ముందు నియామకం పొందిన ప్రతి ఉపాధ్యాయుడు టెట్ కచ్చితంగా పాస్ కావాల్సిందేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ ఉపాధ్యాయుల పక్షాన వేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అలెగ్జాండర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయానా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పిన ఆచరణలో అమలు కాలేదని



ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తికి ఆవేదనకు గురయ్యారని తెలిపారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ సింగల్ టీచర్స్ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే దానికి అవకాశం ఉండటలేదు కారణం సెలవు ఆమోదం పొందాలి అంటే పరిసర ప్రాంతాల పాఠశాల నుండి వేరొక ఉపాధ్యాయుడిని నియమించాల్సి ఉంటుందని, ప్రభుత్వం మంజూరు చేసిన 5 ఆప్షనల్ సెలవులు ఒకదానిని కూడా వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సుబ్బరాయుడు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు నాగేంద్ర హెంద్రీ చంద్రశేఖర్ రామాంజనేయులు మంజునాథ్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వంద సంవత్సరాల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి పిలుపు

తనకల్లు, మేజర్ న్యూస్ : సమాజ సేవలో వందేళ్లు పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర్ధ భారత నిర్మాణానికై ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి తరలి రావాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు ప్రజలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సమాజ సేవలో నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందుస్థాన్ సంస్కృతి కనుక హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్య పరిచి మన దేశాన్ని విశ్వ గురువు గా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో ప్రారంభిం చబడిందన్నారు. ఈ నూరు సంవత్సరాల ప్రయాణంలో మన విజయగాథలను గుర్తు చేసుకునేందుకు, హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మతా భావన, స్వధర్మం పట్ల అంకితభావం వంటి వాటిని వికసింప చేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తనకల్లు మండలం లోని తవళం గ్రామంలో ఈనెల 20 (శనివారం) ఉదయం 10 గంటలకు,27న తనకల్లు లో జరిగే ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి, బిజెపి మండల కన్వీనర్ బాబురెడ్డి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి సురేందర్, ధార్మిక సెల్ బాలాజీ, మైనార్టీ మోర్చా బాబా ఫక్రుద్దీన్, సీనియర్ నాయకులు వెంకటరమణ, భజన సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, సి.దామోదర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



**తనకల్లు, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా కదిరి నియోజకవర్గ వైసీపీ మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్ నియామకం కావడంపై గురువారం వైకాపా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి తో పాటు పలువురు పార్టీ నాయకులు

## ఎస్ఎండి ఇస్మాయిల్‌కు శుభాకాంక్షలు

# తెలిపిన వైసీపీ నాయకులు

ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్సీపీ పార్టీ కోసం ఎస్ఎండి ఇస్మాయిల్ చేసిన సేవలు, ఆయన అనుభవం, నిబద్ధత ను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతను అప్పగించిందని నాయకులు పేర్కొన్నారు..ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ పార్టీ విధానాలకు దిశానిర్దేశం చేసే పొలిటికల్ అడ్వైజర్ కమిటీలో ఇస్మాయిల్ సభ్యత్వం కదిరి నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి, ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన మరింత చురుకైన పాత్రపోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జాన్, నరేంద్రనాథ్, మట్ట మడుగు సూర్యనారాయణ, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై ఎంపీకి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ ప్రజల తరపున పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి ఎన్ ఎచ్ -544డి పై కొనసాగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా శింగనమల క్రాస్ వద్ద వాహనాల అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని, ఇది స్థానిక ప్రజలు,



రైతులు, వ్యాపారులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు అత్యంత అవసరమని ఎమ్మెల్యే ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈ విషయంపై ఎన్‌ఎచ్‌ఎఐ అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరడమైనది. అదే విధంగా శింగనమల నియోజకవర్గంలోని అరటి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పోస్ట్%-%హార్వెస్ట్ మౌలిక వసతులు, అరటి ఆధారిత పరిశ్రమల ఏర్పాటు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరుతూ మరో వినతిపత్రాన్ని కూడా సమర్పించారు. ఈ చర్యల ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభించడంతో పాటు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే వివరించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఈ అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత కేంద్ర శాఖలు మరియు ఎన్‌ఎచ్‌ఎఐ అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలియజేశారు.

# నేడు క్రిస్మస్ వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు నగరంలోని అరవింద్ నగర్ సిఎస్ఐ హెూలీ ట్రినిటీ చర్చ్ లో ప్రభుత్వ అధికారిక క్రిస్మస్ వేడుకలు, తేనేటి విందు కార్యక్రమాలను సాయంత్రం 6 గంటలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఏడి జి. రామసుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# డాక్టర్ రామసుబ్బయ్య మృతికి అనంత సంతాపం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ వైద్యులు డాక్టర్ రామసుబ్బయ్య మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య రంగంలో సేవే పరమావధిగా డాక్టర్ రామసుబ్బయ్య చివరి క్షణం వరకు కొనసాగారని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం జిల్లాకు తీరనిలోటని తెలిపారు. డాక్టర్ రామసుబ్బయ్య వైద్యుడే కాకుండా గొప్ప మానవతావాది అని, అనంతపురంలో మెడికల్ కళాశాల రావడంలో ఆయన శ్రమ ఎంతో ఉందన్నారు. వైద్య రంగంలో అపారమైన సేవలు అందించారని, రెడ్‌క్రాస్ సంస్థతో పాటు అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్‌గా చేసిన సేవలు మరువలేనివని అనంత పేర్కొన్నారు. ఆయన అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# టిసి వరుణ్ ను సన్మానించిన నూతన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముప్పూరి క్రిష్ణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మార్కెట్ యార్డ్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన డైరెక్టర్ ముప్పూరి క్రిష్ణ అన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం వరుణ్ స్వగృహంలో ముప్పూరి క్రిష్ణ ఆయనను కలిసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తి ప్రతిబింబించేలా మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో జనసేన భాగస్వామ్యం ఉంటుందని క్రిష్ణ పునరుద్ఘాటించారు. పార్టీ నమ్మకాన్ని మరింత నిలబెట్టేలా పని చేయాలని వరుణ్ పిలుపునిచ్చారు.

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దును వ్యతిరేకిద్దాం

# ఉపాధిని కాపాడుకుందాం



**పెద్దవడుగురు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండలంలోని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆదినారాయణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రంగస్వామి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దవడుగూర్ మండలంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దును వ్యతిరేకిద్దాం ఉపాధిని కాపాడుకుందాం. కూలీలకు తిండిని బట్టి ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చే వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజుగా ర్ అజివికా మిషన్ గ్రామీణ బిల్లు 2025ను వ్యతిరేకిద్దాం. వికసిద్భారత్ పేరుతో కష్టజీవులకు తిండి పెడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి పతకంగా మార్చి ఉపాధిని లేకుండా చేసే విబిజి రాంజీ 2025 బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుదాం అని తెలియజేసారు. . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి మునెమ్మ, రంగమ్మ, శిరీష, భాగ్యలక్ష్మి,నరసమ్మ,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్ రిఫార్మర్ ఆ ఫ్ ద ఇయర్ అవార్డు

# గ్రహీత సీఎంకు కృతజ్ఞతలు

## జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్



**గుడిబండ మేజర్ న్యూస్:-** ఇండియన్ ఎకనమిక్ టైమ్స్ సంస్థ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ కు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఇతర దేశాల నుండి పెట్టుబడులు ఆకర్షణతో రాష్ట్రాన్ని అగ్రపథంలో నడుపుతున్న చంద్రబాబు కృషికి ఎకనమిక్ టైమ్స్ సంస్థ ఈ విధంగా అవార్డు రావడం తో హర్ష వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో కీలక పాత్ర వహిస్తున్న నారా చంద్రబాబు నాయుడు కు మండల తరపున ముఖ్యనాయకులు కార్యకర్తలు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# శింగనమలకు అండర్ పాస్ రహదారి ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి వినతి



**శింగనమల,మేజర్ న్యూస్ :** సిక్స్ వే రహదారి నుండి శింగనమలకు పోవడానికి ఏటువంటి ఇబ్బంది లేకుండా అండర్ పాస్ ఎర్పాటు చేయాలని కోరుతూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కేంద్ర రహదారులు,రవాణా శాఖ మంత్రి నితిన్ జయరాం గడ్కరీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి ఎన్ ఎచ్ 544డి పై కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా శింగనమల క్రాస్ వద్ద వాహనాల అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వినతిపత్రంలో కోరారు. శింగనమల క్రాస్ వద్ద అండర్‌పాస్ లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, రైతులు, వ్యాపారులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతున్నదని, ఎమ్మెల్యే కేంద్ర మంత్రి కి వివరించారు.అండర్‌పాస్ ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాలు, వ్యవసాయ భూములు, మార్కెట్లు, విద్యా మరియు వైద్య అవసరాలకు ప్రజలు సురక్షితంగా, సులభంగా రాకపోకలు సాగించేందుకు అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అంశంపై నేషనల్ హైవే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, తక్షణమే అవసరమైన నిర్ణయాలు తీసుకునేలా చూడాలని కేంద్ర మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ వినతిపై స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ జయరాం గడ్కరీ సమస్య ప్రాధాన్యతను గుర్తించి, సానుకూలంగా స్పందిస్తూ అధికారులతో పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే శ్రావణిశ్రీ,,బండారు లీలావతిలకు క్షమాపణ చెప్పిన ఆలయ పూజారి రమణాచారి




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని చెరువు కట్టపై వెలసిన శ్రీ దుర్గా ఆంజనేయ స్వామి దేవాలయ పూజారి విషయంలో గత మూడు రోజుల నుంచి గందరగోళ పరిస్థితి నెలకొంది.పూజారి రమణాచారి గత రెండు రోజులు క్రితం కలెక్టర్ రేట్ వద్ద నిరసన దీక్ష కూర్చోవడం జరిగింది .అయితే అక్కడ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పైన మరియు వారి తల్లి బండారు లీలావతిపై పలు ఆరోపణలు చేయడం జరిగింది. తనను కొండపైన పూజారిగా తొలగిస్తున్నారని కొంతమంది అపద్దపు మాటలు చెప్పడంతో తన వృత్తి పూజారి అర్చకత్వంను కాపాడుకోవడానికి తాను విధిలేని పరిస్థితుల్లో కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష కూర్చోవడంతో పాటు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పైన వారి తల్లి బండారు లీలావతి పైన తాను శ్రీ దుర్గా ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గుప్తనిధుల కోసం ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించానని అంత తప్ప వేరే ఏమీ లేదని తనను వారు క్షమించాలని మీడియా ఆధ్వర్యంలో బహిరంగ క్షమాపణలు కోరుతున్నట్లు తెలియజేశారు.గుప్తనిధుల విషయంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి గాని వారి తల్లి టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతికి గాని, నూతన కమిటికి గానీ,గ్రామస్థులకు గానీ ఎటువంటి సంబంధం లేదని తాను నిర్లక్ష్యంగా ఏదైనా పొరపాటున అని ఉంటే దానిని క్షమించాలని ఆయన కోరడం జరిగింది.



# ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్పకు పితృవియోగం

## – ఫోన్ ద్వారా కదిరప్పను పరామర్శించిన మందకృష్ణ మాదిగ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పి) జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్ప తండ్రి బండారు రంగప్ప గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు రంగప్ప స్వగ్రామమైన బుక్కరాయసముద్రం మండలం కొత్తపల్లికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఓదార్పు చెప్పారు. కదిరప్పను ఫోన్ ద్వారా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్లప్ప గారి గంగాధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్, ఎం ఎస్ పి సీనియర్ నాయకుడు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి మెమెంటో అందించిన డిఇఓ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి హెచ్. సందీప్ (9వ తరగతి) పోస్టర్ ప్రజెంటేషన్ థీమ్ వన్ కోసం జిల్లా స్థాయి కౌన్సిల్ 2025 ఆన్లైన్ పరీక్ష పోటీల్లో రెండో స్థానంలో నిలిచి డిసెంబర్ 27న తిరుపతిలో జరుగునున్న రాష్ట్రస్థాయి కౌశల్ 2025 పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థి హెచ్.సందీప్, యలగలవంక సైన్సు ఉపాధ్యాయుడు సూరిబాబు, అనంతపురంలో డిఇఓ కార్యాలయంలో డిఇఓ ప్రసాద్ బాబును మరియు డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి అని కలవడంతో డీఈఓ, డిప్యూటీ డీఈఓ విద్యార్థి సందీప్ ను అభినందించి మెమొంటోళ్లు అందించారు.

# పల్స్ పోలియోపై ర్యాలీ

**బొమ్మనహాల్ మేజర్ న్యూస్.** బొమ్మనహాళ్, ప్రాథమిక అరోగ్య కేంద్రం నందు ఎఎన్ఎం లకు, సి హెచ్ఓ లకు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల కు వైద్యాధికారి శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో పల్స్ పోలియో శిక్షణా కార్యక్రమం, అనంతరం ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ నెల 21వ తేదీ బూత్ వారీగా 22, 23, గృహ సందర్శనం చేసి పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలు పిల్లలకు పోలియో రెండు చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పిహెచ్సి పరిధిలో 3048 పిల్లలు ఉన్నారు ప్రతి ఒక్కరికీ ఈ పోలియో చుక్కలు వేయాలని ఎవరు మిస్ కాకుండా వేయాలని కోరారు. పోలియో చుక్కలు ఎలవేయాలి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, ఉదయం 6 నుండి సాయంత్రము 5 వరకు చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫసర్ ఎన్ ఈశ్వరయ్య, హెల్త్ సూపర్ వైజర్ జే రుక్మిణీ, మలేరియా కార్యకర్త భీమా, ఫార్మసీ ఆఫీసర్ ఓడిబుల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

